గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు

ప్రచురణ
ఐనోను ప్రార్థనా మందిరము

వార్షిక విరాళం : రూ. 200/-
విడి ప్రతి : రూ.35/-

# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక

మే-జూన్ 2022

## నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును.

ఆదికాండము 12:2





# సంపాదకీయం

## మేలు

మేలు కీడు ఇవి రెండూ ఎరుగనటువంటి వారు ఎవరూ ఉండరు. ఈ రెంటిలో ఏది కోరుకోవాలో ఏది వద్దు అనుకోవాలో ఎరుగనటువంటి వారు అసలే ఉండరు. అందరూ మేలు కోరుకునే వారే కాని, మేలు చేసేవారు అందరూ కారు. మేలు కావాలనుకునేవారు, అది కూడా తమకు మేలు కావాలనుకునే వారు చాలా మంది, అందరికి మేలు కావాలి, జరగాలి అనుకునేవారు చాలా కొద్దిమంది, ఇంకా కొంత మంది ఉన్నారు. వారు ఇతరులకు కీడు జరగాలని కోరుకునే వారు వాళ్ళు చాలా ఎక్కుమంది ఉంటారు.

ప్రతి క్రైస్తవుడు కీడు మేలుల వ్యత్యాసము కలిగిఉండటం, మరియు వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములను కలిగి ఉండవలెనని వాక్యము మనకు బోధిస్తున్నది. వీరు పరిపూర్ణులు ఆత్మీయ జీవితములో అన్ని శ్రమలను భరించి అగ్ని బాప్తిస్మము నుండి ప్రయాణించినటువంటివారు ఈ స్థితికి చేరినటువంటి వారు మాత్రమే తమ మేలు గురించి గాక ఇతరుల మేలు గురించి ఆలోచిస్తారు. ఇతరులకు కీడు జరగకూడదని ప్రార్థిస్తూ ఉంటారు. ఎందుకంటే వీరిలో ప్రేమ ఉన్నది దేవుని యొక్కప్రేమ నిలిచి ఉన్నది. ఆయన ఆత్మ నిలిచి ఉన్నది మేలు చేయువాడు దేవుని సంబంధి. కీడు చేయ ఉద్ధేశ్యములు కలిగినటువంటి వారు దేవుని సంబంధులు కారు. మేలు చేసే ప్రతి ఒక్కరూ తిరిగి దేవుని వద్దనుండి మేలు పొందుతారు అని కూడా వాక్యము సెలవిస్తుంది.

మనం ఒక చిన్న మేలు చేసి ఏదో ఒక గొప్ప కార్యం చేసినట్టుగా అలసిపోయి, విసిగిపోయినట్టుగా ఉంటాము. కానీ వాక్యం ఏమి సెలవిస్తుందో మేలు చేయుటలో విసుగు చెందవద్దు అనే సెలవిస్తుంది. ఎందుకంటే దేవుడు ఎప్పుడూ కూడా మనకు మేలు చేసే ఉద్ధేశ్యం కలిగి ఉంటాడు. మరి నీవు దేవుని బిడ్డగా ఉన్నప్పుడు నీ హృదయములో నుండి కూడా ప్రతి ఒక్కరికి మేలు చేయాలని ఉద్ధేశం ఉండాలి కదా.

యోహాను తన సువార్తలో రాసినట్టుగా మేలు చేసినవారు జీవ పునరుద్ధానమునకు, కీడు చేసినవారు తీర్పులోనికి వెళ్ళెదరు. అనేటువంటి విషయాన్ని మనము ఎరుగుదము కాబట్టి మేలు చేయుట యందు విసుకక ఉండడం ఎంత మంచిదో పరిశుద్ధ గ్రంథము ద్వారా మనకు తెలియచేయబడుతుంది.

గౌరవ సంపాదకులు
రెవ. డా॥ వి. నాగేశ్వరరావు
ఐనోను ప్రార్థనా మందిరము

సంపుటి -7 సంచిక-3

మే-జూన్ 2022

గౌరవ సంపాదకులు

రెవ. డా॥ వేజండ్ల నాగేశ్వరరావు

సంపాదకులు

సహో. నత్తల శశిభూషణరావు

ప్రచురణ

ఐనోను చర్చి, హైదరాబాద్

వార్షిక చందా - రూ. 200/-

**Printed and Published by**
Bro V.Vijaya Sudhaker
on behalf of Aenon Church,
Hyderabad , Plot no.469 ,
Dr YSR Enclave Colony,
Neknampur, Puppalguda,
Rajendra Nagar (Md), R.R. Dist.
Hyderabad - 500 089. T.S.

You can send your subscriptions donations to this account
Truevine Ministries
Indianoverseas Bank,
Srinagar Colony,
AC. No. 189001000001433
IFSC Code : IOBA0001890

“సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి” మార్కు 16 : 15



# సిలువ నీడ

క్రైస్తవ ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక



ఆత్మ ఫలములో దాచబడిన 8వ ఫలము-సాత్వికము 2
-రెవ.పి. డానియేలు

పాపము-నిర్వచనము 6
- డా॥ వి. రాజు

ఆరోహణమునకు ముందు 11
-సహో. సువర్ణ రాజు

ఆరోగ్య శీర్షిక 15
-సహో. వి. వి.చందర్

నీతిమంతుని నోరు జ్ఞానోపదేశమును పలుకును 16
-సహో॥ పి. ఐజక్

శోధనను సహించి జయించాలి-అప్పుడు జీవకిరీటం 20
-సహో. టైటస్

ఎజ్రా - ఓ వాక్య పిపాసి 25
-పాస్టర్. ప్రభాకర్


బైబిల్ క్విజ్ 28
సహోదరి మమత, సహోదరుడు గౌతమ్

**Disclaimer**

Siluva Needa may not agree in part or in full , with the views expressed by the writers.

సిలువ నీడ పత్రిక Online లో చదువుటకు ఇప్పుడు మన website: www.aenonchurch.org లో login అవ్వండి

All the readers, you can write to us of how you are spiritually benefitted by the messages published. We would like to mention that in the next edition. You can also send your prayer requests, witnesses to the church address. We thank our loving LORD and all the writers and supporting staff in helping us.



-రెవ.పి. డానియేల్

# ఆత్మ ఫలములో దాచబడిన 8వ ఫలము-సాత్వికము

సాత్వికములో సహనము, దీనత్వము, ఓర్పు అనే శ్రేష్ఠమైన గుణములు దాచబడియున్నవి. ఆది అపోస్తులందరు సాత్వికము అనే ఈ మంచి గుణము సంపాదించినవారే. అందుకే వీరిద్వార జీవముగల దేవునికి ఎంతో గొప్ప మహిమ వచ్చింది. ఇంతకు వీరి ద్వార ఎప్పుడు దేవునికి గొప్ప మహిమ వచ్చిందో వాక్యములో చూద్దామా. మొట్టమొదట నా వెంబడి రండి నేను మిమ్మును మనుష్యుల పట్టె జాలరులుగా చేస్తాను అని నజరేయుడైన యేసు పిలుపునిచ్చునప్పుడు ఏమి జరిగిందో మీకు తెలుసా? అవును వారు చేపలు పట్టే వృత్తిగల బేస్తవారు. జాలర్లు వారి వృత్తిని వస్తువులను పడవలను, వలలను తమ కుటుంబములను విడిచి యేసును వెంబడించారు అని చెబుతారు. మీరు నాకు అది తెలుసు మీరు చెప్పింది నిజమే ఇందులో ఆత్మఫలము యొక్క శ్రేష్ఠమైన సుగుణము కనిపిస్తుంది. అదే విధేయత ప్రభువుకు మహిమ కలుగునుగాక. మరి మన సంగతేమిటి అని ఆలోచించారా? ఎన్నెన్నో సువార్త ఉజ్జీవ సభలద్వార అదివారము యొక్క ఆరాధనల ద్వార సంఘ ఉపవాస ప్రార్థనల ద్వార పరిశుద్ధత్మ దేవుడు మన సంఘకాపరులతో మనందరితో మాట్లాడుట లేదా? ఒక్కసారి పరీక్షించుకోండి. కానుకలు సమర్పిస్తాము గాని దేవుని దాసునిపై తిరుగుబాటుచేయడము, మానలేదు కదా. సంఘములో జరుగుచున్న ఉపవాస ప్రార్థనలకు వెళ్ళడం మానివేసారు కదా. మీకు నచ్చినప్పుడు వెళ్తూ సగం వాక్యంలో వెళ్తారు కదా. బాప్తిస్మముతీసుకొని కూడ కుటుంబములో ఒకరు వెళ్దామంటే మరొకరు ఇప్పుడు వద్దులే వచ్చేవారం వెల్దాంలే చుట్టాల యొక్క శుభకార్యము ఉంది కదా అని చెప్పి ఆ రోజు దేవుని సన్నిదిలో గడపవలసిన సహవాసవిలువైన సమయాన్ని దొంగిలించే వారుగా ఉండటానికి కారణమేమిటని ఆలోచించారా? సాత్వికమనే గుణం లేకపోవడమే. అవిధేయత ఎంతో పెద్ద అపరాదమును, శాపాన్ని కలిగిస్తుందని వాక్యము సెలవిస్తుంది. ఆదికాండంలో ఆది దంపతుల జ్యేష్టకుమారుడైన కయీను ఎంత అవిదేయుడో మనకు తెలుసు. సృష్టికర్తయైన యెహోవా దేవునికే భయపడకుండ మూర్ఖత్వపు సమాధానమిచ్చి శాపగ్రస్తుడైపోయాడు. నీతిమంతుడైన హేబేలు ఎక్కడని దేవుడు ప్రశ్నిస్తున్నప్పుడు ఏమన్నాడో వాక్యములో చూద్దాము. ఆది.కా. 4:9లో నేనెరుగను నా తమ్మునికి నేను కావలివాడనా మరి కదా అవును

ఈ దేవాది దేవుని గంభీరమైన గొప్ప ప్రశ్నకు మనందరం బాధ్యులమే ఖచ్చితంగా. ఏదో ఒక దినమున మన వారిని గూర్చి మనలనే దేవుడు లెక్క అడుగుతారు మర్చిపోకండి. చెల్లెని గూర్చి, అక్కను, తమ్ముని గూర్చి అన్నను, భార్యను గూర్చి, భర్తను, పిల్లను గూర్చి తల్లిదండ్రులను, నీ స్నేహితులను గూర్చి, నిన్ను, సంఘమును గూర్చి, సంఘ పాస్టరు గారిని మనము ఎక్కడైతే నివసిస్తున్నామో ఆ ప్రజల ఆత్మరక్షణను గూర్చి నిజంగా నిన్ను, నన్ను లెక్క అడుగుతారు. ఆ రోజు తీర్పు జరుగుతుంది. అది ఆయన న్యాయపీటం ఏదుటే వాక్యములో చూద్దామా? 2 కొరింథీలో మనమందరమును క్రీస్తు న్యాయపీఠం ఎదుట ప్రత్యక్షము కావలయును ఆది దంపతుల జ్యేష్ఠ కుమారునికైతే ఇక్కడే తీర్పు జరిగిపోయింది. ఈ నేల మీద ఉండకుండా నీవు శపింపబడుదువు నీవు నేలను సేద్యపరచునప్పుడు అది తన సారమును ఇక మీదట నీకియ్యదు. నీవు భూమిమీద దిగులు పడుచు దేశదిమ్మరివై యుందువు. అంతేకాదు ఈ కయీను గూర్చి యూదా పత్రికలో 11వ వచనములో అయ్యో అని వ్రాయబడింది. ప్రియ సిలువనీడ ఆధ్యాత్మిక పత్రిక పాఠకులారా పరిశుద్ధాత్మ దేవుడు ఈ మాటలద్వార మీతో వ్రాస్తున్న నీతో మాట్లాడు చుండగా ఇప్పుడే వెంటనే మోకరించి పశ్చాత్తాపంతో కన్నీరు కార్చి మీలో ఉన్న అవిధేయతను ప్రభువు పాదముల చెంత ఒప్పుకొని విడిచి పెట్టుటకు ఒక మంచితీర్మానం చేసుకొనండి. అప్పుడే ఆత్మఫలములో దాచబడిన సాత్వికమనే మంచి ఫలము ఫలించి యేసయ్య ద్వారా సాత్వికులు, ధన్యులు వారు భూలోకమును స్వతంత్రించుకొందురు అనే గొప్ప ధన్యతను సంపాదించుకుంటాము. ఆది అపొస్తలులు ఏ రీతిగా భూలోక ఆశీర్వాదములు సంపాదించుకొన్నారో ముందు మనము చదువుకున్నాము. యేసు పిలిచిన వెంటనే అనే మాట వారి ద్వార మహా అద్భుతములు యేసయ్య జరిగించడానికి అసలు కారణం. వెంటనే అనే గొప్ప మాట అవును మార్తా మార్తా అని రెండుసార్లు ఆమెను యేసు పిలవడానికి కారణం ఏమిటి అవిధేయతే గదా. అందుకే ఆమె తన తమ్ముడైన లాజరు బ్రతుకుతాడు అని యేసు చెప్పిన మాట వెంటనే నమ్మలేకపోయింది గాక ఎంతో విలువైన సమయాన్ని వృదాచేసి యేసుకే బోధించేంత అవిశ్వాసిగా మారిపోయింది. ఈ భాగమంతా యోహాను 11:21-41 వరకు చదవగలము. తమ్మునిగూర్చిన మరణం పట్ల గాని యేసు చేయనైయున్న అద్భుతము పట్లగాని ఆమెకు ఏ మాత్రం నమ్మకము లేకపోవడానికి విచారకరమైన కారణం అవిధేయత. మన జీవితంలో సాత్వికత్వం ఉండాలే తప్ప నాస్థికత్వం ఏమాత్రం ఉండడానికి వీలు లేదు.

సాత్వికం ద్వారా వచ్చే ఆశీర్వాదములు లెక్కించలేనివి యేసు పిలిచిన వెంటనే ఆ విద్య లేని జాలర్లు యేసయ్య మాటకులోబడి నందువలన భూమిని తలక్రిందులు చేసేవారిగా మారి గొప్ప సాక్ష్యము. అ.పో.కా. 17:6లో పొందియున్నారు. హల్లేలూయా. భూమిని తలక్రిందులు చేయడమంటే భూమిపై భాగం క్రింది భాగం పైకి మార్చడం కాదు. మరేమిటా? వాక్యంలో చూద్దాము. అపొ.కా. 3:8లో వాడు అనగా పుట్టుకతోనే కుంటివాడు, దిగ్గున లేచి నడచి గంతులు వేస్తూ పేతురు, యోహానులతో కలసి దేవాలయములోనికి వెళ్లి యేసయ్యను స్తుతిస్తూ ఉంటే మందిరములో ప్రజలందరు స్తుతిస్తున్న కుంటివాడిని చూచి విభ్రాంతినొంది పరవసించిపోయారు. గొప్ప అద్భుతము భూమి తలక్రిందులైపోయినంత ఆశ్చర్యము ప్రజల హృదయాల్లో దేవుడు కల్గించారు. ఆ సమయములో అపోస్తులుల సాక్ష్యం విన్నారా? మా సొంత శక్తి భక్తి చేత ఈ కుంటివాన్ని స్వస్థతపర్చలేదు యేసు శక్తిగల నామమునే స్వస్థత పొందియున్నాడని చెప్పిన గొప్ప సాక్ష్యము. వారి యొక్క దీనత్వమునకు గుర్తు ఈలాంటి సాత్వీకులైన సేవకులు ప్రార్థించగల ప్రార్ధన స్థలం కదిలిపోయినట్లు వాక్యములో చూడగలము. ఈలాంటి వారి దగ్గరే నేను నివసిస్తాను అని సర్వశక్తిమంతుడైన యెహోవా సెలవిచ్చెను. వారి యొక్క విధేయతతో కూడిన పరిచర్య ద్వార చనిపోయిన దొర్కా అనే అమ్మాయి బ్రతికించబడునట్లు పరిశుద్ధాత్మ దేవుడు ఎన్నెన్నో అద్భుతాలు జరిగించునట్లు అపోస్తలుల కార్యములలో చూడగలము. మరి ఈ వాక్యం చదువుచున్న మీ ద్వార నా ద్వార కూడ ఖచ్చితముగా ఆశ్చర్యకార్యములు ప్రభువు జరిగించుటకు శక్తిమంతుడైయున్నారు. అయితే మారుమనస్సుకు తగిన గొప్ప ఫలమైన సాత్వికమనే ఫలము అబ్రాము ఫలించి అబ్రహాముగా ఆశీర్వదించబడి ఆర్థికముగా ఆత్మీయముగా విశ్వాసులకు తండ్రియైనాడు. నోవాహు అనగా సాత్వికుడు ఆనాటిలోక ప్రజలందరు దైవభయములేకుండా తాము ఇష్టానుసారముగా జీవిస్తున్న దినాల్లో నోవాహు విధేయులైయున్నందున 120 సంవత్సరాలు అవిధేయులైన ప్రజలకు సువార్త ప్రకటించినట్లు వాక్యములో ఆది. కా. 3 లోను 1 పతరు 3:20లో మరియు మనుష్యకుమారుడైన యేసయ్య కూడా నోవాహు భక్తుని గూర్చి సాక్ష్యమిచ్చునట్లు లూకా 17:26లో నోవాహు దినములలో జరిగినట్టు మనుష్యకుమారుని దినములలో జరుగును అని యేసయ్య చెప్పినవిధంగా జరుగుటలేదా ఖచ్చితముగా ఇప్పుడు అన్ని దేశాల్లో రకరకాలైన మనస్థత్వములో స్త్రీ, పురుషుడు ఎంతో మంది ప్రజలు దేవుని వాక్యాన్ని సవార్త రూపములో బహు

భారముతో ప్రకటిస్తున్న దైవ సేవకులను సేవకురాండ్రను ఎలా హింసించి సువార్తను ఆటంకపర్చుచున్న దుర్మార్గులైన మతోన్మాధులను ఎంతో మందిని గూర్చి మనము వినుటలేదు? అయినప్పటికి సిలువ విలువైన సువార్తను ఇంతవరకు ఎలాంటి వారు అపలేక పోవుచున్నారు. దీనికి కారణం ఏమిటో ఆలోచించారా? ఈ వాక్యానికి మూలాధారమైన ఆత్మఫలాలు దాచబడిన 8వ ఫలమే కదా అదే నండి సాత్వికము హల్లెలూయ అందుకే ఓర్పు అనే గొప్ప ఫలముతో స్తెఫను భక్తులు ఆ నాటి దుర్మార్గులైన యూదా, రోమా మతోన్మాధులు రాళ్ళతో తలపగులగొట్టినప్పటికి ఎంతో సాత్వికమైన మనస్సు రక్తపు మడుగుల్లో పడినప్పటికి ఎలాంటి ప్రార్ధన చేసారో చూడండి. అ. పో.కా. 7:59లో స్తెఫను గారు యేసు ప్రభువా నా ఆత్మను చేర్చుకొనుమని స్తెఫను పలుకు చుండగా రాళ్ళతో కొట్టిరి. ఆ సమయములో మోకాళ్ళూని ప్రభువా వారి మీద ఈ పాపము మోపకు మని గొప్ప శబ్ధముతో ప్రార్థి:చునట్లు చదివియున్నాము. ప్రభువు అలాంటి సహనము నాకు దయచేయము అని ఇప్పుడే మోకరించి అడుగుదామా. సాత్వీకపు మనస్సు లేదు కాబట్టే కుటుంబాలు కూలిపోతున్నాము, భార్యభర్తలు మధ్య సమాధానము కరువైపోతుంది. సంఘకాపరికి విశ్వాసులకు కూడా అందుకే ఈ సమయంలో యోబును గూర్చి కూడ యాకోబు పత్రికలో గొప్ప సాక్ష్యం చూద్దామా. యాకోబు 5:11లో సహించిన వారిని ధన్యులను కొనుచున్నాము గదా. మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి ఆయన ఎంతో జాలియు సహనము గలవాడని మీరు తెలుసుకొనియున్నారు. తెలుసుకొని ఏమి తెలుసుకున్నాము రెండింతల ఆశీర్వాదము సంపాదించుకున్నాడు. మనము కూడ ఈ యొక్క అంత్యదినాల్లో మన యేసయ్య లాంటి సాత్వికమనే గొప్ప ఆత్మఫలముతో 3 1/2 సంవత్సరాలు యేసయ్య గొప్ప దీనత్వంలో పరిచర్య చేసి చివరికి సిలువ శ్రమల్లో సర్వలోకమానవు వులైన స్త్రీ పురుషులందరికి గొప్ప రక్షణకు నిత్య జీవమునకు ఆయన సాత్వికమే కదా గొప్ప కారణమైంది అందుకే మత్తయి 11:29లో తనను గూర్చి ఎలాంటి సాక్ష్యం చెప్పారో దయతో ఇప్పుడే చదవండి. అందుకే హెబ్రీ 10:32లో శ్రమలతో కూడిన గొప్ప పోరాటము సహించిన పూర్వపు దినములు జ్ఞాపకము తెచ్చుకొనుడి అని పరిశు ద్ధాత్మ దేవుడు బహు స్పష్టంగా మాట్లాడుచున్నారు. గనుక శ్రమల్లో యేసయ్యను ఆయన సేవకులను మాదిరిగా తీసుకొని నిత్యజీవమనే జీతము కోసము సహనముతో సాత్వికముతో ఈ భూలోకములో జీవితాంతము వరకు సాగిపోవుట జయశీలుడైన యేసయ్య మనందరికి సహాయము చేయును గాక ఆమేన్.



- డా॥ వి. రాజు

# పాపము - నిర్వచనము

పాపము లేక అతిక్రమము అనుమాటకు గురి తప్పుట, దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు లేక ధర్మశాస్త్ర ఉల్లంఘనగా అర్ధము చెప్పబడును. అది సుళువుగా చిక్కునపెట్టు చిన్న పాపము కావచ్చును. హెబ్రీ 12:1 లేక ఘోరమైన పాపము కావచ్చును. ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు ఒక ఆజ్ఞవిషయములో తప్పిపోయిన యెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును. యాకోబు 2:10 పాపము దేవుడు ఆజ్ఞాపించిన దానిని చేయకపోవుట లేక ఆయన ఆజ్ఞాపించిన దానిని చేయుటగా చెప్పవచ్చును. మనుష్యుడు తలంపు ద్వారా, మాట ద్వారా మరియు క్రియ ద్వారా పాపము చేయవచ్చును. మత్తయి 15:19 మత్తయి 5:22; రోమా 1:32. మనుష్యుల పాపము దేవుని దు:ఖపెట్టును, ఇతర మనుష్యులకు కీడు చేయును. దేవుని వాక్యమునందు పాపమును గూర్చి నిర్ధిష్టమైన నిర్వచనములు ఉన్నవి.

**నిర్వచనము - 1**

పాపము యొక్క మొదటి నిర్వచనము ఆజ్ఞాతిక్రమము. పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము 1 యోహాను 3:4. దేవుని ధర్మశాస్త్రమును గైకొనుట గురిచూసి బాణము కొట్టుట వంటిది. కొంచెము గురి తప్పినను నష్టమగును. దేవుని ఆజ్ఞలను నెరవేర్చుటలో కొంచెము పొరపాటు చేసినను, నిర్లక్ష్యము చూపినను అది పాపమగును. అట్టి పాపము యొక్క ఉదాహరణలు బైబిలులో మనకు ఎన్నో కనబడును. ఆదాము అవ్వలు ఏదేను తోటలో తినవద్దని ఆజ్ఞాపించిన మంచి చెడ్డల జ్ఞానమిచ్చు వృక్షఫలమును భుజించుట, ఎరికోలో శపితమైన దానిని ఆకాను తెచ్చిదాచుకొనుట, నిబంధనమందసమును యాజకులు తప్ప మరి ఎవరును తాకరాదని తెలిసికూడ ఉజ్జాదానిని తాకుట, యెహోవా ఆజ్ఞాపించిన అగ్ని కాక వేరొక అగ్నిని దేవుని సముఖమున నాదాబు అబీహులు అర్పించుట అమాలేకీయులను వారి సమస్తమును సంపూర్ణముగా నాశనము చేయవలెనని దేవుడు ఆజ్ఞాపించగా అమాలేకీయుల రాజును వారి శ్రేష్టమైన పశువులలో కొన్నిటిని సౌలు బ్రతకనిచ్చుట, యెహోవాను తప్ప అన్యదేవతలను విగ్రహములను ఆరాధించకూడదని, అన్యులతో సంబంధ బాంధవ్యములు కలుపుకొనరాదని ఇంకను అనేకమైన దేవుని ఆజ్ఞలను, ధర్మశాస్త్ర విధులను ఇశ్రాయేలు ప్రజలు మీరుట ఈ కోవకే చెందును.

**నిర్వచనము - 2**

సకల దుర్ణీతి పాపము అన్నది మరొక నిర్వచనము. 1 యోహాను 5:17 దేవుడు పరిశు

ద్ధుడు, నీతిమంతుడు. ఆయన దుర్నీతిని సహించడు, ఆయన పాపమును ద్వేషించును. సంసోను స్త్రీలోలత్వము కాముకత్వము కారణముగా దేవుని అనుగ్రహము పోగొట్టు కొనెను. దావీదు బత్సెబతో పాపము చేసి దేవుని కోపమునకు పాత్రుడాయెను. సొలోమోను అనేక స్త్రీలతో సంబంధము పెట్టుకొని దేవుని ఆశీర్వాదమును పోగొట్టుకొనెను. ఇశ్రాయేలు యూదారాజులు, ప్రజలు దుర్మార్గముగా ప్రవర్తించి దుర్నీతిని అనుసరించి దేవుని ఉగ్రతకు లోనైరి. చెరలోనికి పోయిరి. కేవలము ఇశ్రాయేలీయులు మాత్రమే కాదు, మనుష్యులందరు దుర్నీతి ననుసరించుట చేత దేవుని కోపము వారిపై బయలుపరచబడుచున్నది. రోమా 1:18 మనుష్యులందరు తమ హృదయ దురాశలను అనుసరించి తమ శరీరములను పరస్పరము అవమానము మరియు అపవిత్రతకు అప్పగించుకొనిరి. రోమా :24. దుర్నీతి పెరిగి మనుష్యులు ధర్మవిరోధులు, అవిధేయులు, భక్తిహీనులు, పాపిష్టులు, అపవిత్రులు, మతదూషకులు పితృహంతకులు, మాతృ హంతకులు, నరహంతకులు, వ్యభిచారులు, పురుషసంయోగులు, మనుష్యచోరులు, అబద్ధికులు, అప్రమాణికులు, హితబోధకు విరోధులును అయ్యిరి. అట్టి వారి కొరకు ధర్మశాస్త్రము నియమింపబడెను. 1 తిమోతి 1:8-11 అయితే వారు ధర్మశాస్త్రమును మీరి మరీ పాపము చేసి దేవుని అవమానపరచిరి. రోమా 2:23

**నిర్వచనము - 3**

మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయని వానికి పాపము కలుగును అని యాకోబు చెప్పెను. యాకోబు 4:17. యెహోవా ఇశ్రాయేలీయుల కాపరులను గూర్చి ప్రవక్తయైన యెహెజ్కేలు ద్వారా ఇట్లు ప్రవచింపచేసెను. తమ కడుపు నింపుకొను ఇశ్రాయేలీయుల కాపరులకు శ్రమ. కాపరులు గొఱ్ఱెలను మేపవలెను గదా. మీరు క్రొవ్విన గొఱ్ఱెలను వధించి క్రొవ్వును తిని బొచ్చును కప్పుకొందురు గాని గొఱ్ఱెలను మేపరు. బలహీనమైన వాటిని మీరు బలపరచరు. రోగము గల వాటిని స్వస్థపరచరు, గాయపడిన వాటిని కట్టుకట్టరు. తోలివేసిన వాటిని మరల తోలుకొనిరారు. తప్పిపోయిన వాటిని వెదకరు. అది మాత్రమే కాక మీరు కఠినమనస్కులై బలత్కారముతో వాటిని ఏలుదురు. యెహెజ్కేలు 34:2-4. ఇశ్రాయేలీయుల కాపరులు తాము చేయవలసిన మేలును ఎరిగియుండియు దానిని చేయలేదు. అందువలన ప్రభువైన యెహోవా ఆ కాపరులకు విరోధియాయెను. యెహెజ్కేలు 34:10 ప్రభువు చెప్పిన మంచి సమరయుడు ఉపమానములో ఒక మనుష్యుడు యెరూషలేమునుండి యెరికో పట్టణమునకు దిగివెళ్ళుచు దొంగల చేతికి చిక్కి, బట్టలు దోచుకొనబడి, కొట్టబడి, కొన ప్రాణముతో వదలివేయబడగా, యాజకుడు ఒకడు, లేవీయుడు ఒకడు ఆ త్రోవను వెళ్లి అతనికి

సహాయము చేయక ప్రక్కగా పోయిరి. లూకా 10:30-32, ఇట్టి వారిని చూచి తీర్పు దినమున మనుష్యకుమారుడు "శపింపబడినవారలారా నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. నేను ఆకలి గొంటిని, మీరు నాకు భోజనము పెట్టలేదు. దప్పిగొంటిని మీరు నాకు దాహమియ్యలేదు. పరదేశినై యుంటిని మీరు నన్ను చేర్చుకొనలేదు. దిగంబరినై యుంటిని, మీరు నాకు బట్టలియ్యలేదు. రోగినై చెరసాలలో ఉంటిని మీరు నన్ను చూడరాలేదని చెప్పెను. మత్తయి 25:41-42

కాబట్టి మనము జాగ్రత్తగా ఉండవలెను. మన ప్రతిదిన జీవితములో మనము చేయగలిగిన మేలులెన్నియో చేయక పాపులమగుము.

**నిర్వచనము - 4**

విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము అని మరియొక నిర్వచనమును బైబిలు ఇచ్చును, రోమా 14:23 కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మల యందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. 1 తిమోతి 4:1 ఒక్కటేయైన విశ్వాసము లేఖనమునందు బయలుపరచ బడియున్నది. ఎఫెసి 4:4 మనము లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమించకూడదని ఆజ్ఞాపింపబడియున్నాము. 1 కొరింథీ 4:6. ఒక్కసారే అప్పగింపబడిన ఆ విశ్వాసము లేక బోధ నిమిత్తము పోరాడవలెనని హెచ్చరింపబడితిమి. యూదా 3 పారం పర్యాచారములు మనుష్యులు కల్పించిన పద్ధతులు, అబద్ధబోధలు మనలను పాపములోనికి నడిపించవచ్చును. మత్తయి 15:7-9, 2 తిమోతి 4:3-4 దేవుని వాక్యము బోధించుచున్న రీతిగా కాక మనుష్యులు కల్పించి నేర్పించిన దారిలో మనము నడచిన యెడల అది పాపమగును. వెలిచూపువలన కాక అదృశ్యుడైన దేవునియందు విశ్వాసముతో ఆయన బయలు పరచిన వాక్యప్రకారము మనము జీవింపవలెను.

ఈ విధముగా మనుష్యులు ఏదోవిధముగా పాపము చేసి దేవుని శిక్షకు పాత్రులగుచున్నారు. వారు సమస్తమైన దుర్నీతి చేతను దుష్టత్వము చేతను లోభము చేతను ఈర్ష్యచేతను నిండుకొని మత్సరము, నరహత్య, కలహము కపటము, వైరము వంటి వాటితో నిండినవారై కొండెగాండ్రును అపవాదకులను దేవద్వేషులను హింసకులను, అహంకారులను, బింకము లాడువారును, చెడ్డవాటిని కల్పించువారును, తల్లిదండ్రుల కవిధేయులను, అవివేకులను మాట తప్పని వారును, అనురాగరహితులను, నిర్ధయులునైరి. ఇట్టి కార్యములను అభ్య సించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయవిధిని వారు బాగుగ ఎరిగియుండియు వాటిని చేయుదురు. ఇది మాత్రమే గాక వాటిని చేయువారితో

సంతోషముగా సమ్మతించుచుదురు. రోమా 1:28-32.
పాపము చేయక మేలు చేయుచుండు నీతిమంతుడు భూమిమీద ఒక్కడైనను లేడని ప్రసంగి చెప్పెను. ప్రసంగి 7:20 అందరును దారి తొలగి బొత్తిగా చెడియున్నారు. మేలు చేయు వారెవరును లేరు. ఒక్కడైనను లేడు అని కీర్తన కారుడు చెప్పెను. కీర్తన 53:3 మనుష్యులందరు గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోయిరి. ప్రతి వాడు తన కిష్టమైన త్రోవకు తొలగెను అని యెషయా తెలిపెను. యెషయా 53:6 మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డలవంటివాయెను. మేమందరము ఆకులవలె వాడిపోతిమి. గాలివాన కొట్టుకొని పోవునట్టుగా మా దోషములు మమ్మును కొట్టుకొని పోయెను. అని కూడా యెషయా పలికెను. యెషయా 64:6 నీతిమంతుడు లేడు ఒక్కడును లేడు. గ్రహించువాడెవడును లేడు దేవునివెదకు వాడెవడును లేడు. అందరును త్రోవ తప్పియేకముగా పనికి మాలినవారైరి. మేలు చేయువాడులేడు. ఒక్కడైనను లేడని అపోస్తలుడైన పౌలు రోమా 3:11-12లో చెప్పెను. ఏ భేదమును లేదు అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. రోమా 3:23 మనము పాపము లేని వారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చుకొందుము. మరియు మనలో సత్యముండదు 1 యోహాను. 1:8
మన దోషములు మనకును దేవునికిని మధ్య అడ్డముగా వచ్చెను. మన పాపములు ఆయన ముఖమును మనకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు. యెషయా 59:1-2 మనము అపరాధములచేతను పాపముల చేతను చచ్చినవారమైయుంటిమి. పాపములు చేయుచు వాయుమండల సంబంధమైన అధిపతిని అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి ఈ ప్రపంచధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిమి. మనమందరము శరీరము యొక్కయు, మనస్సుయొక్కయు కోరికలు నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు కడమవారివలెనే స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి. ఎఫెసి 2:1-3
అయితే యెహోవా దయాదాక్షిణ్యపూర్ణుడు, దీర్ఘశాంతుడు, కృపాసమృద్ధిగలవాడు. ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యెమాడువాడుకాడు. ఆయన నిత్యము కోపించువాడు కాడు. మన పాపములను బట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు. భూమికంటె ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయునయందు భయభక్తులు గలవారియెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచియున్నాడు. తండ్రి తన కుమారుల

యెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారియెడల జాలిపడును. కీర్తన 103:8-13 మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును. కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లని వగునని యెహోవా సెలవిచ్చును. యెషయా 1:18 నేను నేనే నా చిత్తానుసారముగా నీ యతిక్రమములను తుడిచివేయుచున్నాను. నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనను. అని ఆయన చెప్పెను. యెషయా 43:25. జనులు చీకటిలో నుండి వెలుగులోనికిని సాతాను అధికారము నుండి దేవుని వైపుకును తిరిగి క్రీస్తుయందలి విశ్వాసము చేత పాపక్షమాపణను పరిశుద్ధపరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై ఆయన తన సేవకులను పంపెను. అపో.కా. 26:18. మనము విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నాము. ఇది మన వలన జరిగినది కాదు. దేవుని వరమే, ఎఫెసి 2:8 మనుష్యుని పాపవిమోచనము కొరకు దేవుడు జగత్తుపునాది వేయకమునుపే నిత్యసంకల్పము చేసెను. ఎఫెసి 1:4-10. సువార్తకు లోబడి ఆయన నిత్యసంకల్పము చొప్పున మనము రక్షణ, పాపక్షమాపణ పొందగలము. హెబ్రీ 5:9-10


# ఐనోను ప్రార్థనా మందిరము

**తెలుగు ఆరాధన సమయము :**

**ప్రతి ఆదివారము ఉ॥ గం॥10.00 నుండి మ॥ గం॥ 12.30 వరకు**

**ఆరాధన నడిపించువారు :**

**ఫస్ట్ పాస్టర్ వేజండ్ల నాగేశ్వరరావు గారు**

**ప్రార్థన అవసరతల కొరకు**

**సెల్ : 9494949199 కి కాల్ చేయవచ్చును.**

whatsapp number 9494949199 truevine ministries group

**లో సభ్యులుగా చేరండి**

**సిలువ నీడ పత్రిక** Online **లో చదువుటకు** www.aenonchurch.org login **అవ్వండి**

**ప్రియ చదువరీ ఈ శీర్షికలో మీకు ఆధ్యాత్మికంగా ఉపయోగపడిన సందేశము గూర్చి మీరు మాతో పంచుకోదలచిన యెడల ఈ క్రింది చిరునామకు పంపగలరు**

**మీరు ఈమెయిల్ చేయదలచిన యెడల** tvmhyd@gmail.com **కి చేయగలరు.**

**ప్లాట్ నెం. 469, సెక్రటేరియేట్ హిల్స్(డా. వై.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్)కాలనీ, నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ, రాజేందర్‌నగర్ మండలం, హైదరాబాద్-500 089. తెలంగాణ రాష్ట్రము**

-సహో. సువర్ణ రాజు

## ఆరోహణమునకు ముందు

ప్రభువునందు ప్రియమైన పాఠకులకు మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో వందనములు. మన ప్రభువైన యేసు ప్రభువులవారు చనిపోయిన తరువాత ఏమి జరిగినది? ఆయన ఎక్కడికి వెళ్ళాడు? ఏమి చేసాడు. ఆయన 3వ దినమున లేచిన తరువాత ఏమి జరిగినది ఆయన లేచిన తరువాత భూమి మీదనుండి ఆరోహనులు కాకమునుపు ఎన్ని దినములు ఈ భూమిమీద ఉండి ఎన్ని సార్లు ప్రత్యక్షమయినాడు. అను విషయములను ఈ పాఠములో నేర్చుకుందాము. ప్రభువులవారు శుక్రవారము సాయంత్రంము 3 గం॥లకు చనిపోయిన తరువాత మత్తయి 27:50-54 వచనములో యేసు బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. తరువాత జరిగిన దేమనగా 1. యెరూషలేము దేవాలయపు తెర పైనుండి క్రింద వరకు రెండుగా చినిగెను. 2. భూమి వణికెను 3. బండ బద్దలాయెను. 4. సమాధులు తెరువబడెను. 5. నిద్రించిన అనేకమంది పరిశు ద్ధుల శరీరములు లేచెను. 6. వారు సమాధులలో నుండి బయటకు వచ్చినారు.

ఆ తరువాత ఆయన శిష్యుడైన అరిమతయి యోసేపు అను ధనవంతుడు పిలాతు దగ్గరకు వెళ్ళి యేసు శవమును తనకిమ్మని అడిగి తన కొరకు తొలిపించు కొనిన సమాధిలో యేసు దేహమును ఉంచి రాయిని పొర్లించి 6 గం॥లోపే ముగించినాడు. ఇతడు ఘనత వహించిన సభ్యుడు దేవుని రాజ్యము కొరకు ఎదురుచూచువాడు.

ఆ తరువాత ప్రధానయాజకులను పరిస య్యులును పిలాతు దగ్గరకు వెళ్ళి అయ్యా ఆవంచకుడు, సజీవుడై యుండినపుడు మూడు దినములైన తరువాత నేను లేచెదనని చెప్పియుండుట మీకు జ్ఞాపకమున్నది. కాబట్టి మూడవ దినము వరకు సమాధిని బద్రము చేయనాజ్ఞాపించుకుని, పిలాతు కావలి వారు ఉన్నారు గదా? మీరు కూడా వెళ్లి మీ చేతనైనంతమట్టుకు సమాధిని బద్రము చేయుడని వారితో చెప్పెను. వారు వెళ్ళి కావలివారితో పాటు, రాతికి ముద్ర వేసి భద్రము చేసిరి.

ఆయన మృతుల లోకమునకు వెళ్ళి యోనా ఏ విధముగా తిమింగలము గర్భములో 3 రాత్రులు, 3 పగలు ఉండెనో అలాగే ప్రభువైన యేసు అపవాది యొక్క బలమైన మరణకోరలు ఆయనను మ్రింగివేయాలని చూడగా ప్రభువైన యేసు మరణము యొక్క ముల్లు విరచి అపవాదిని ఓడించి మూడవ దినమున ఆయన తిరిగి లేచెను.

మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణము యొక్క

వేధనలు తొలగించి ఆయనను మూడవ దినమున లేపెను. అ.పోకా. 3:24 యేసు ఈ విధముగా చెప్పెను.

యోహాను 10:18లో ఎవడును నా ప్రాణాలను తీసుకొనడు. నా అంతట నేనే పెట్టుచున్నాను. దానిని పెట్టుటకు నాకు అధికారము కలదు. దాని తిరిగి తీసుకొనుటకు నాకు అధికారము కలదు. నా తండ్రి వలన ఈ ఆజ్ఞను పొందితిననెను.

రోమా 5:9-11 వచనములలో ఆయన రక్తము వలన మనము నీతిమంతులుగా తీర్చబడి ఉగ్రతనుండి రక్షింపబడియున్నాము. మనము దేవునికి శత్రువులైయుండగా ఆయన కుమారుని మరణము ద్వారా దేవునితో సమాధాన పరచబడి, ఆయన జీవించుట ద్వారా మనము సమాధానస్థితిని పొంది యున్నాము.

"మరణము యొక్క బలముగలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయుము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును ఆయన కూడా రక్తమాంసములలో పాలివాడాయెను. హెబ్రీ 2:15

యేసు ప్రభువులవారు సజీవుడై లేచిన తరువాత మత్తయి 28:2లో

1. ఇదిగో ప్రభువుదూత పరలోకమునుండి దిగివచ్చినది

2. ఆ దూత సమాధిరాయి పొర్లించి దాని మీద కూర్చుండెను.

3. ఆ సమయములో మహా భూకంపములు కలిగెను.

4. ఆ దూత స్వరూపాలు మెరుపు వలె ఉండెను.

5. ఆ దూత వస్త్రము హిమమంత తెల్లగా ఉండెను. ఆ దూతకు భయపడుటవలన కావలివారు వణకి చచ్చిన వారివలె ఉండిరి.

సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదకుచున్నారు. ఆయన సజీవుడు. ఆయన లేచియున్నాడు. ప్రపంచములో యేసుక్రీస్తు ప్రభువులవారు ఒక్కరు మాత్రమే మృతిని గెలిచి లేచియున్నాడు. ఆయన సమాధి ప్రస్తుతం యెరూషలేములో ఖాళీగా ఉన్నది. అంతేకాదు తనయందు విశ్వాసముంచువారితో మాట్లాడే దేవుడు ఆయన నిన్న నేడు ఏకరీతిగా ఉన్నాడు. అంతేకాదు యుగయుగములు సజీవుడై యున్నాడు. హెబ్రీ 13:8

ఆయన సజీవుడై తిరిగి లేచిన తరువాత ఈ భూమి మీద 40 దినములు ఉండి తన శిష్యులకు అనేకమందికి ప్రత్యక్షమయి, ఓలీవల కొండ మీదనుండి సుమారు 500 మంది కంటే ఎక్కువ పురుషుల మధ్య ఆయన పరలోకమునకు ఆరోహణమాయెనని అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్ళుచుండగా వారు ఆకాశము వైపు తేరిచూచుచుండిరి. ఇద్దరు మనుష్యులు వారితో మీరెందుకు ఆకాశము వైపు

తేరిచూచుచున్నారు.
మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చబడిన ఈ యేసే. ఏ రీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి. అ.పోకా. 1:9-11
ఆయన మృతులలో నుండి లేచిన తరువాత మొదటిగా 40 దినములలో ఆయన ప్రత్యక్షమైన గడియలు 1. మార్కు 16:9 ఆదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి తాను ఏడు దయ్యములు వెళ్లగొట్టిన మరియకు మొదట కనబడెను. ఆమె వెళ్ళి దు:ఖముతో ఉన్న ఆయనతో ఉండిన వారితో ఆయన నాకు కనబడెనని బ్రతికియున్నాడని చెప్పినను వారు నమ్మకపోయిరి.
మార్కు 16:9-11 ఆయన ప్రత్యక్షమైన విధానమేమనగా మరియ సమాధి దగ్గర ఏడ్చుచుండగా తెల్లని వస్త్రములు ధరించిన ఇద్దరు దేవుని దూతలు ఆమెను నీవు ఎందుకు ఏడ్చుచున్నావనగా, నా ప్రభువును ఎవరో ఎత్తుకొని పోయారని ఆయనను ఎక్కడ ఉంచారో నాకు తెలియజేయలేదని చెప్పెను. ఆ మాట చెప్పి వెనుక తట్టు తిరిగి యేసు నిలిచియుండుట చూచెను గాని, యేసు అని ఆమె గుర్తు పట్టలేదు. యేసు అమ్మా ఎందుకు ఏడ్చుచున్నావు! ఎవనిని వెదుచున్నావు! ఆమె అయ్యా! నీవు ఆయనను మోసికొని పోయిన యెడల ఆయనను ఎక్క డ ఉంచిరో చెప్పుమనగా యేసు మరియా అని పిలిచెను. ఆమె యేసు స్వరము వినగానే ఆమె కన్నులు తెరవబడెను. ఆమే యేసునుచూసెను. బోధకుడా అని పిలిచెను. యోహాను 20:11-18.
2వ సారి మత్తయి 28:8 యేసు కొందరు స్త్రీలను ఎదుర్కొని మీకు శుభమని చెప్పెను. వారు ఆయనను మ్రొక్కగా యేసు భయపడకుడి. మీరు వెళ్ళి నా సహోదరులకు గలిలియలో నన్ను చూతురని తెలుపుడనెను.
3వ సారి : 1 కొరింథీయుల 15:5, కేఫాను అలాగే లూకా 24:34
4వ సారి : లూకా 24:13-32
యెరూషలేమునకు ఆమడ దూరము అనగా 7 మైళ్ళు దూరములో ఉన్న ఎమ్మాయి గ్రామమునకు ఇద్దరు వ్యక్తులు వారు క్లెయొపా మరియు అతని స్నేహితుడు జరిగిన సంగతులను గూర్చి సంబాషించుకొనుచూ ఆలోచించుకొనుచు నడుచుచుండగా యేసు వారితో కూడా నడిచెను. వారు ఆయనను గుర్తుపట్టలేదు. మీమాటలు ఏమిటని యేసు వారినడగగా నజరేయుడైన యేసును గూర్చిన సంగతులని ఉత్తరమిచ్చిరి. వారు గ్రామమునకు సమీపించి నపుపడు, ఆయనను ఇంటిలోనికి తోడుకుని వెళ్ళి ఆయన రొట్టె తుంచి వారికిచ్చినప్పుడు ఆరొట్టె వారు భుజించినపుడు వారి కన్నులు తెరువబడినవి. యేసు అని గుర్తుపట్టిరి. ఆయన అదృశ్యమాయెను.
5వ సారి : యోహాను 20:19-23 శిష్యులకు ఆదివారము సాయంకాలమున శిష్యులు తమ

ఇంటిలో తలుపులు మూసికొనియుండగా యేసు వచ్చి వారి మధ్య నిలిచి మీకు సమాధానము కలుగునుగాకని వారితో చెప్పెను. వారికి తన చేతులను, ప్రక్కను చూపించగా శిష్యులు సంతోషించిరి. మీకు సమాధానము కలుగునుగాక! తండ్రి యేసు ప్రత్యక్షమయినపుడు తోమా వారితో లేడు.

6వ సారి : యోహాను 20:26 ఎనిమిది దినాలైన తరువాత తోమా వారితో ఉండెను. తలుపులు మూసియుండగా యేసు వారితో మీకు సమాధానము కలుగునుగాక అనెను. తరువాత తోమాను చూచి నీ వ్రేలు చాచి నా చేతులు చూడుము. నీ చెయ్యి చాచి నా ప్రక్కలో ఉంచి, అవిశ్వాసి కాక విశ్వాసివై యుండుమని చెప్పెను.

7వ సారి యోహాను 21:1-14 సీమోను, పేతురు మిగిలిని 6గురు శిష్యులతో తిబేరియ సముద్రములో చేపలు పట్టుచుండగా రాత్రంతయు ఏమియు దొరకలేదు. సూర్యోదయమగుచుండగా యేసు దరిని నిలిచి పిల్లలతో భోజనమునకు మీయొద్ద ఏమైన ఉన్నవా అని అడుగగా యేసు అని వారు గుర్తుపట్టలేదు. యేసు దోనెకు ప్రక్క వలవేయుమని చెప్పగా ఆయన మాట ప్రకారం చేపలు విస్తారముగా పడినందున యోహాను ఆయన ప్రభువు సుమి అనెను.

8వ సారి : లూకా 24:50-53 ఆయన వారిని బేతనియ వరకు వారిని తీసుకొని పోయి వారిని ఆశీర్వదించుచుండగా వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోకమునకు ఆరోహణ మాయెను. 1 కొరింథీయులకు 15:6

9వ సారి : కొరింథీయులకు 15:7 యాకోబునకు కనబడెను.

10వ సారి : 1 వ కొరింథీయులకు 15:8 అపోస్తులుడైన పౌలుకు కనబడెను.

11వ సారి : ప్రకటన 1:18 యోహానుకు

ప్రభువైన యేసుక్రీస్తు వారు తిరిగి లేచిన తరువాత 40 దినములలో 3 సార్ల్ల అపోస్తలులైన తన శిష్యులకు ప్రత్యక్షమయ్యారు. రెండుసార్లు స్త్రీలకు 1 సారి సీమోను పేతురుకు 1 సారి యాకోబుకు మరొక సారి ఏమ్మాయి గ్రామస్తులకు చివరిసారి 500 మంది కంటే ఎక్కువైన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరమునకు ఆరోహణమాయెను.

ప్రభువైన యేసుక్రీస్తు వారు నిన్న నేడు రేపు సదాకాలము ఆయన ఏకరీతిగా ఉన్నవాడు. హెబ్రీ 13:8

ఆయన నేను మొదటివాడను, కడపటి వాడను, జీవించువాడను ఇదిగో మృతుడనైతిని గాని యుగయుగములు సజీవుడనైయున్నాను. మరణము యొక్కయు, సాతాను యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి. ప్రకటన 1:18లలో దేవుడు యోహానుతో మాట్లాడియున్నాడు.

1997 సం॥లో నేను హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీలో టాగూర్ ఆడిటోరియమ్ వెనుక ఏకాంతప్రార్థన సాయంత్రం 4 గం॥లకు వెళ్లి

నడుచుచూ ప్రార్థించుచుండగా సుమారు సాయంత్రం 6గం॥ల సమయములో ఒక పెద్ద గాలి వచ్చినది. చెట్లన్నియు ఊగిపోవుచున్నవి. అందులోనుండి ఒక పెద్ద స్వరము "దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియనిగ్రహాలు గల ఆత్మను ఇచ్చెనే గాని పిరికితనము గల ఆత్మను యివ్వలేదు" అని స్వరము వినియున్నాను. ఏమిటా స్వరము అని ఆ ప్రదేశముగుండా పరుగు తీసాను. ఎవరైనను నాకు కనిపించలేదు. ఆ తరువాత గాని ఆగి చెట్లు నిమ్మలమైన తరువాత ఆ స్వరము నా హృదయములోనుండి రావడం ప్రారంభించినది. నేను పెదవులు మూసి యున్నప్పటికి స్వరము పదే పదే వినిపించు చున్నది. సుమారు ఉస్మానియా యూనివర్సిటిలో 45 నిమిషాలు నడచి రూముకు వెళ్లెవరకు వినిపించింది. అప్పడు నా బైబిలు ఆ వాగ్దానము ఎక్కడ ఉందో నాకు తెలియదు. నేను ప్రభువుతో నీవే మాట్లాడితే ఆ వాక్యము ఎక్కడ ఉన్నదో తెలియవచ్చునని బైబిలు తెరిచాను. 2వ తిమోతి 1:7వ వచనములో అదే దేవుని మాట ఉన్నది. కావున దేవుడు ఈ కాలములో కూడా ఆయన మాట్లాడే దేవుడైయున్నాడు. దేవుడు నా నా సమయములలో నానా విధములుగా మాట్లాడిన దేవుడు. ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాట్లాడియున్నాడు. హెబ్రీ 1:1

**ఆరోగ్య శీర్షిక**

## రక్తహీనత

చాలామంది రోగులలో కనబడేది అతి సామాన్యమైన అనారోగ్యము ఈ రక్తహీనత త్వరగా అలసిపోవడం కాళ్ళు లాగడం ఒళ్ళంతా నొప్పులు ఆకలి తగ్గడం ఎప్పుడూ పడుకోవాలని అనిపించడం ఎక్కువ పని చేయలేపోవడం కొద్ది దూరం నడిపిస్తే ఆయాసం రావడం గుండెదడ రావడం ఇవన్నీ కూడా రక్తహీనతకు సంబంధించినటువంటి లక్షణాలు అయితే రక్తహీనత అనేది శరీరములో రక్తం తయారు అవ్వకపోవడం వలన రావచ్చు. లేదా మన శరీరం నుండి రక్తము ఎక్కువ మోతాదులో కారిపోవడం వలన కూడా రావచ్చు. రక్తము తయారవడానికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ బి-12 అనేవి అవసరము ఈ మూడు సరిపడా మన శరీరములో ఉంటే రక్తం త్వరగా తయారవుతుంది. కాబట్టి మన ఆహారములో ఈ మూడు ఉండే ఆహార పదార్థాలను మనము ప్రతి రోజు భుజించాలి.

ఆపిల్ పండు బెల్లము ఆకుకూరలు, జామకాయ గ్రేప్స్ వీటన్నిటిలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా లభిస్తాయి. అలాగే మాంసాహారంలో బి-12 లభిస్తుంది.

వీటిని సరిపడా ప్రతిరోజు మనము తీసుకుంటే మన శరీరములో రక్తము సరిపడా ఉంటుంది. మన పనులను సక్రమంగా చేసుకోగలము.

పైన చెప్పినటువంటి లక్షణాలు ఒకవేళ ఉంటే వైద్యుని సంప్రదించి సరైన వైద్యం తీసుకోవడం వలన త్వరగా తిరిగి ఆరోగ్యాన్ని పొందుతారు.

– డా॥ వి.వి. చందర్

సహో|| పి. ఐజక్

# నీతిమంతుని నోరు జ్ఞానోపదేశమును పలుకును

క్రీస్తు నందు ప్రియులైన చదువరులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీ అందరికి శుభములు కలుగునుగాక.

నీతిమంతుని నోరు జ్ఞానోపదేశమును పలుకును. మూర్ఖపుమాటలు పలుకునాలుక పెరికి వేయబడును. సామె. 10:31. మన క్రీస్తు యేసు నోరు శక్తిగలది ఆయన నోటి మాటలు దురాత్మలను పారద్రోలుతాయి. అందుకు దేవుని వాక్యము ఇట్లు చెప్పుచున్నది. ఆయన మాట వలన దయ్యాలను వెళ్ళగొట్టుచు రోగులను స్వస్థపరచుచున్నాడు. మత్తయి 8:17 ఆయన మాటకు సముద్రము గాలియు విధేయత చూపుచున్నవి. మార్కు 4:39. ఆయన నోటి మాటలతో సమాధిలోనున్న లాజరును చనిపోయి తిరిగి జీవింపచేసి బయటకు రప్పించాడు. యోహాను 11:44. ప్రభువు నోటి మాటకు ఇంత శక్తి ఉండుటకు కారణమేమిటి? ఆయన నోరు అత్యంత పరిశుద్ధమైనది. ఇందుకు పరమ. 5:16లో అతని నోరు అతి మధురము అని వ్రాయబడినది. ఎందుకనగా ప్రభువు నోరు వ్యర్ధమైన మాటలు పలుకునది కాదు. ఆయన నోటిలో నుండి ఎళ్ళవేళలా మానవులను బ్రతికించెమాటలు, రక్షించెమాటలు, ఆదరించే మాటలు, జీవమిచ్చెమాటలు ధైర్యపరచె మాటలు, బలపరచెమాటలు, జీవింపజేసే మాటలే ఆయన నోట వెలువడ్డాయి. ఆయన తన శిష్యులతోను, ప్రజలతోను పరిశుద్ధమైన మాటలనే పలికియున్నాడు. ప్రభువు అపవిత్ర నోరుగల భక్తిహీనులతో తర్కించలేదు, వాదించలేదు. చాలా క్లుప్తముగాను ఒకటి రెండు మాటలు మాత్రమే మాట్లాడినాడు. భక్తిహీనుల యొద్ద ప్రభువు మౌనంగా ఉన్నాడని పేతురు వ్రాసాడు. 1 పేతురు 2:21-23 ప్రధానయాజకుడు మరియు పిలాతు రాజు ప్రభువును ప్రశ్నించినప్పుడు వారికి ఏమియు ప్రత్యుత్తరమియ్యక మౌనంగా ఉన్నాడు. అందుకు వారు ఆశ్చర్యపడిరి అని చదువుచున్నాము. మత్తయి 27:12-14. పిలాతు యేసుతో నీవు ఉత్తరమేమియు చెప్పవా? నిన్ను సిలువ వేయుటకు విడుదల చేయుటకును నాకు అధికారము కలదని చెప్పాడు. అందుకు యేసు క్లుప్తముగా "పై నుండి అధికారము ఇయ్యకుంటే నీవు నన్ను ఏమియు చేయలేవని చెప్పాడు. యోహాను 19:10-11. యేసు పిలాతు నొద్ద నిలువబడిన సమయములో వేలకొలది ప్రజలు ప్రభువుపై పలురకములుగా నిందారోపణలు చేయుచుండిరి. వారు విపరీతమైన అసూయ, ద్వేషములతో యేసయ్యను సిలువవేయుము,

సిలువవేయుము అని కేకలు వేసిరి. వారు యేసయ్యను దయ్యం పట్టినవాడనిరి, వెర్రివాడనిరి, మోసగాడనిరి, పిచ్చివాడనిరి, భూతవైద్యుడనిరి, బయెల్జెబూలు వలన దయ్యములను వెళ్లగొట్టుచున్నాడనిరి. ఇలా పలురకాలుగా నిందించిరి.

అందరూ వారి వారి నోటికొచ్చినట్లు యేసయ్య మాట్లాడియున్నారు. అయితే ప్రభువు మౌనంగా ఉన్నాడు. ఇదే యేసయ్య నోటిలో నున్న పరిశుద్ధశక్తి.

ప్రభువు రాత్రి అంతయు ఒలీవ కొండపై ఉండి తండ్రికి ప్రార్థన చేసిన నోరు అది. దేవునితో మాట్లాడిన అతి పరిశుద్ధమైన నోరు అది. అందువలన ప్రభువు భక్తిహీనులవలన తన నోరు అపవిత్రపడకుండునట్లు జాగ్రత్త పడుచున్నాడు. సాతానుడు తన మనుష్యుల ద్వారా ప్రభువు నోటిని తెరిపించి అపవిత్ర పరచడానికి ఎన్నో ఉపాయములు పన్ని ఉన్నాడు. అందునిమిత్తమై పలురకాల మనుష్యులను యేసయ్యపై ప్రయోగించాడు. అయితే ప్రభువు ప్రజల మాటల వెనుక దాగియున్న దయ్యాలశక్తిని సాతాను శక్తిని, యుక్తిని కనిపెట్టి మౌనయుద్ధం చేసాడు. యేసయ్య మాట్లాడే ప్రతి మాట శత్రువును కాల్చేనిప్పుకణము వంటిది. అది అతిపరిశుద్ధమైనది. ఆయన మాటలు రత్నములు, ముత్యములు కంటే శ్రేష్ఠమైనవి. ఆయన ఏ మాటను వ్యర్థముగా పలుకలేదు. అందువలననే ఆయన మాటలకు దయ్యాలు విలవిలాడాయి. మన మాటలు కూడా పరిశుద్ధమైనవి గాను ప్రయోజనకరమైనవిగా, శుభవచనములు మేలుకరమైనవిగాను ఉండాలి. మన మాటలను గూర్చి లెక్క చెప్పవలసియున్నవి. మత్తయి 12:36 యేసయ్య ప్రతి మాటను పూర్ణవిశ్వాసముతో పలుకుచున్నాడు. ఆయన మాటలో సందేహం సంశయం లేదు. ప్రభువు కనానులో జరుగువివాహమునకు వెళ్లినప్పుడు అక్కడ నున్నవారికి ద్రాక్షారసము లేకపోగా అక్కడ నిలిచియున్న పరిచారకులతో రాతిబానలను నీళ్లతో నింపుడి అని చెప్పెను. వారు నింపిన తరువాత మీరిప్పుడు ముంచి విందు ప్రధాని యొద్దకు తీసుకొని పొండని చెప్పెను. వారాలాగు చేసినప్పుడు ఆ నీళ్లు స్వచ్ఛమైన ద్రాక్షారసముగా మారెను. “ఎందువలన” యేసయ్య పూర్ణవిశ్వాసముతో పలికెను. అందువలన అద్భుతము జరిగినది. నీళ్లు ద్రాక్షారసముగా మారిపోయెను. యోహాను 2:1-10. ఆ పరిచారకులు కూడా ప్రభువు మాటలను సందేహించకుండా ప్రభువు చెప్పినట్టు చేసియున్నారు. వారు అవిశ్వాసముతో ఇలా పలుకలేదు. “ద్రాక్షారసము లేదని వారు చెప్పుచుండగా నీళ్లు తీసికొని వెళ్లుమని ప్రభువు చెప్పుచున్నారేమి? విందు ప్రధాని

మమ్ములనుచూచి ద్రాక్షారసము తీసికొని రాకుండా నీళ్ళు తీసుకొని వచ్చారేమిటి? అని ప్రశ్నిస్తే అప్పుడు మేము ఏమి జవాబు చెప్పాలి. మేము అవమానపడవలసివస్తుంది కదా! అని సంశయ పడలేదు. వారు ప్రభువునకు ఎదురుపలకలేదు. వారు ప్రభువు పలికిన విశ్వాసపు మాటలను నమ్మి అలాగు చేసిరి. అప్పుడు నీరు ద్రాక్షారసముగా మారెను. ఇదే విధముగా ప్రభువు పేతురుతో నీవు దోనెను లోతుకు నడిపించి వల వేయుమని చెప్పారు. లూకా 5:4.

అయితే పేతురు మొదటకొంచెం సందేహించి ప్రభువా రాత్రంతయు ప్రయాసపడితిమి ఒక చేపకూడ దొరకలేదు. అయినను నీ మాట చొప్పున వల వేయుదునని చెప్పి వల వేసియున్నాడు. అప్పుడు వల నిండుగా చేపలు పడెను. అవును ప్రభువు మాటలన్నియు విశ్వాసపూరితములైనవి. ఆ మాటలకు విధేయులగు వారికి అద్భుతములు, ఆశ్చర్యకారములు జరుగుతాయి. మరియొక సందర్భమందు ప్రభువు వాక్యము వినుటకు వచ్చియున్న వేలమంది ప్రజలకు ఆహారము లేనప్పుడు కేవలము అయిదు రొట్టెలు, రెండు చిన్న చేపలు మాత్రమే ఉన్నప్పుడు ప్రభువు తన శిష్యులతో ఇట్లు పలుకుచున్నాడు. ఇప్పుడు జనులను పంక్తులుగా కూర్చుండబెట్టుడని చెప్పుచున్నాడు. అప్పుడు ఆయన శిష్యులు ఆయన మాటలను సందేహించి ఇట్లు పలుకలేదు. ప్రభువా అయిదు రొట్టెలు, రెండు చిన్న చేపలే కదా మన యొద్ద ఉన్నది. వేలమంది ప్రజలను ఇప్పుడు పంక్తులుగా కూర్చుండబెట్టిన తరువాత మనము వారికి చాలినంత ఆహారము వడ్డించకపోతే మన పరువు పోతుంది అని చెప్పలేదు. వారు ప్రభువు చెప్పినట్లుగా విధేయులై ప్రభువు విశ్వాసమాటలకు తమ విశ్వాసమును చేర్చిరి. అప్పుడు వేలకొలది ప్రజలు తిని తృప్తిపొందగా మిగిలిని రొట్టెలను 12 గంపలు ఎత్తిరి మార్కు 8:6-8.

మరొక సమయములో యేసు నొద్దకు 10 మంది కుష్ఠరోగులు రాగా యేసు వారిని వెంటనే స్వస్థపరచలేదు గాని మీరు వెళ్ళి మీదేహములను యాజకునికి కనపరచుకొనుడి అని చెప్పారు. అప్పుడు ఆ కుష్ఠరోగులు ప్రభువు మాటను సందేహించి ఇలా పలుకలేదు. ప్రభువా మీరు చాలా మందిని స్వస్థపరచుచున్నారని విని మీ యొద్దకు వచ్చియున్నాము కాని నీవు మమ్ములను యాజకుని యొద్దకు వెళ్ళుమని చెప్పుచున్నావు ఏమిటి? ఆ యాజకుడు మాకు ఎప్పటినుండో బాగా తెలుసు అని వారు చెప్పలేదు గాని వారు విధేయులై యేసుమాటకులోబడి యాజకుని యొద్దకు వెళ్ళుచుండగా మార్గమధ్యములోనే శుద్ధులైరి లూకా 17:14.

మరియు ఒక శతాధిపతికున్న విశ్వాసము ఇశ్రాయేలీయులందరి విశ్వాసము కంటే గొప్ప విశ్వాసమని ప్రభువు చెప్పాడు. విశ్వాసము విషయములో ఆ శతాధిపతి ప్రభువు వలన పేరు పొందాడు అందుకు కారణం? అతడు ప్రభువు మాటలు శక్తిగలవిగాను అద్భుతములు జరిగించువానిగాను నమ్మాడు. అందుకే అతడు "ప్రభువామాట మాత్రము సెలవిము" అప్పుడు నా దాసుడు బాగుపడును అని చెప్పుచున్నాడు. అందుకే యేసయ్య అతని విశ్వాసమును చూచి ఆశ్చర్యపడ్డాడని చదువుచున్నాము. మత్తయి 8:8-10.

అందువలన మనము నేర్చుకొనవలసిన దేమనగా మన నోరు కూడా యేసయ్యవలె ఆయన నోటివలె పరిశుద్ధముగా ఉండునట్లు సాధన చేసుకొనవలెను. మాటల విషయములో మన నోరు అతిపరిశుద్ధముగా ఉండునట్లు జాగ్రత్త పడవలెను. సాతానుడు ఎళ్ళవేళలా మన నోటిని అపవిత్రపరచుట నానావిధమైన మురికి మాటలను పలికించుటకు తిరుగులాడును. మన నోటిని వాడిస్వాధీనములో ఉంచుకొనుటకును ప్రయత్నించును. జాగ్రత్తలేని వాడు సాతానుబారినపడి నోటి కొచ్చినట్లు మాట్లాడుదురు. కనుకనే ప్రభువు ఇట్లు చెప్పియున్నాడు. మీ మాటలు అవునంటే అవును కాదంటే కాదు అని యుండవలెను. వీటికి మించినది దుష్టుని నుండి పుట్టునది అన్నారు. మత్తయి 5:37 ప్రభువు చెప్పిన ఈ మాటలను బట్టి మనము మాట్లాడబోవునప్పుడు బహు మెలకువగా ఉండాలి. బహు జాగ్రత్తగా ఉండాలి, మన నోటి విషయములో జాగ్రత్త పడకపోతే సాతానుడు మన నోటిలో చాలా రకములైన మురికిని చేర్చును. ఇందువలన మన నోరు విపరీత దుర్వాసనలు వెదజల్లును అనగా బూతులు పొగరు మాటలు, దురుసుతనపు మాటలు మాట్లాడతాము. ఇటువంటి నోటితో మనము ప్రార్థన చేసినను పాటలు పాడినను దేవుడు అంగీకరించడు. కనుక నిజక్రైస్తవుడు తన నోరు ప్రభువు నోరు వలె పరిశుద్ధముగా ఉండాలని ప్రార్థించుకొనుము. ఎవడైనను నోటికి కళ్ళెము పెట్టుకొనక తన హృదయాన్ని మోసపర్చుకొనుచు భక్తిగలవాడనని అనుకొనిన యెడల వాని భక్తివ్యర్థమే. యాకోబు 1:26. కనక భక్తిహీనమైన మాటల విషయములో కళ్ళెము పెట్టుకొనుటకు సాధన చేసుకొనకపోతే వాని భక్తికార్యములు ప్రార్థనలు వ్యర్థమే. అట్టివాడు సాతానుకే ఉపయోగపడును. మీ నోట బూతులు రానియ్యకుడి. కొలస్సీ 3:8, ఎఫెసీ 5:3-4 కృతాజ్ఞతావచనమే గాని పోకిరిమాటలు సరసోక్తులైనను ఉచ్చరింపకూడదు.

క్రీస్తు కృప మన నోటికి తోడై యుండునుగాక ఆమేన్.



-సహో. టైటస్

# శోధనను సహించి జయించాలి-అప్పుడు జీవకిరీటం

ప్రభువునందు నా ప్రియులైన సిలువ నీడ పాఠకులకు భూమి పై ఉన్న అస్థిరులమైన నిలకడలేని మనందరి కొరకు సమస్త సృష్టికి ఆదిసంభూతుడు, ప్రధాన శిల్పి అయిన ఆయన తన ప్రాణము కన్నా ఎక్కువగా ప్రేమించి మనకై ప్రాణం పెట్టిన మన విమోచకుడైన యేసుక్రీస్తు అతిశ్రేష్టమైన నామమున శుభాభివందనములు. కీర్తనలు : 42:1 దుప్పి నీటివాగుల కొరకు ఆశపడునట్లు దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశపడుచున్నది. కోరాహు కుమారులు రచించిన దైవధ్యాన కీర్తన ఒక్కసారి మనము గ్రహించినట్లైతే కొన్ని సార్లు మన పరిస్తితులకు దగ్గరగా వున్నట్లు మనం గ్రహించగలము. ఎక్కువగా ఆశపెట్టుకున్నట్లు దేవుని విషయంలో ఎంతో తృష్ణగొనివున్నట్లు అక్కడ చెప్పబడింది. అనగా

చాలా ప్రార్థన చేస్తున్నాడు, బహుగా ధ్యానిస్తున్నాడు, ఆశగోరియున్నాడు, దేవుని సన్నిధి మందిరము విషయములో ఆసక్తి కలిగియున్నాడు. కానీ సమాధానం, నెమ్మది, విజయము వస్తున్నట్లుగా కనిపించటం లేదు. ఓటమి వస్తున్నట్టుగా బలహీనపడుతున్నట్లుగా సంతృప్తిలేనట్లుగా అనుకున్నది అంత మాత్రమే ప్రజలు చూసి అపహసించునట్లుగా కూడా కనబడుతుంది. కీర్తన 42:3 నీ దేవుడు ఏమాయెనని వారు నిత్యము నాతో అనుచుండగా రాత్రింబగళ్ళు నా కన్నీళ్ళు నాకు అన్నపానములాయెను. మన జీవితంలో చాలా సార్లు ఏమి జరగకుండుట చూసినపుపడు ఇలాగే ప్రజలు మాట్లాడుట చూస్తాము. మీ దేవుడు ఏమాయెనని అలా ప్రజలు అవమానకరంగా మాట్లాడుచున్నప్పుడు ఏడుపు ఆగదు. భోజనం చేయాలని వుండదు ఇలాంటి సంఘటననే భక్తుల జీవితములో చాలా సార్లు జరిగినట్లుగా చూస్తాము. అయితే మనకెందుకు ఇలా జరుగుచున్నది. దేవుడు వదిలివేసాడా? మన పరిస్థితి మార్చడం దేవునికి కష్టమా అని చాలా సార్లు అనిపించిన రోజు ఉండే వుంటాయి.

అలాంటి స్థితిలో నీవుంటే నీకోసమే ఈ వర్తమానం. ఇలాంటి పరిస్థితిలో ఇంకా కృంగచేసే ఒక సంగతి కూడా మన కళ్ళముందే వుంటుంది. అదేమిటంటే కీర్తన 73:3-6 "భక్తిహీనుల క్షేమము నా కంటబడినప్పుడు గర్వించువారిని బట్టి నేను మత్సరపడితిని 4.మరణమందు వారికి యాతనలు లేవు వారు పుష్టిగా నున్నారు. 5. ఇతరులకు కలుగు

ఇబ్బందులు వారికి కలుగవు ఇతరులకు పుట్టునట్లు వారికి తెగులు పుట్టదు. 6. కావున గర్వము కంఠహారమువలె వారిని చుట్టుకొనుచున్నది. వస్త్రమువలె వారు బలత్కారము ధరించుకొందురు.

మరియు 73:12 ఇదిగో ఇట్టివారు భక్తిహీనులు వీరు ఎల్లప్పుడు నిశ్చింత గలవారై ధనవృద్ధి చేసికొందురు" ఇక్కడ మనం గమనించినట్లైతే ఇంత శ్రమ పడుచున్న సమయంలో మరొక బాధ మన జీవితములో ఇంత ఇబ్బందికరముగా వున్నప్పుడు దుష్టక్రియలు జరిగిస్తున్న వారు వర్ధిల్లుట చూడటం వారు బాగుగా బ్రతుకుచుండగా బాధకలిగిస్తుంది. దేవుడు వదిలివేసాడు అనిపిస్తుంది. మరి ఎందుకు మన జీవితములో ఇలా జరుగుతుంది. కారణమేమిటి? కీర్తన 42:1 "దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశపడుచున్నది'' ఈ వాక్యము మనం చూసినప్పుడు వారు భక్తికలగే వున్నాడు. కానీ దేవుని దగ్గరనుండి సమాధానం లేదు. ఇలా మన జీవితములో జరుగుతున్నప్పుడు దేవుడు ఒక ఉద్ధేశం కోసం ఇదంతా చేస్తూ వున్నాడని మనం అర్థం చేసుకోవాలి. అదేమిటనిన మన జీవితం ఈ భూమిపై 70 సంవత్సరాలు లేదా 80 సంవత్సరాలు అని మోషే తన కీర్తనలో చెప్పాడు. కీర్తన 90:10 మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధికబలమున్న యెడల ఎనుబది సంవత్సరములగును.

మన ప్రభువు మన విషయములో కలిగివున్న అతిశ్రేష్టమైన ప్రణాళిక ఒకటి వున్నది. మనము పరలోకమందు ఆయనతో కూడా ఉండాలని పరిపాలన చేయాలని ఆ ఉన్నతలోకములో మనం ఉండాలని అది జరగాలంటే ఈ లోకములోనే మనం పరీక్షింపబడాలి. సంపూర్ణముగా సరిచేయబడాలి. ఆయన పోలికలోనికి మార్చబడాలి. అందుకే మన ప్రభువైన యేసుక్రీస్తు కలువరి సిలువ ఎక్కియున్నాడు.

1 పేతురు 1:5-6,7 కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగానున్న రక్షణ మీకు కలుగునట్లు విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడబడుట మీ కొరకు ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది.

6 ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు. గాని అవసరమును బట్టి నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దు:ఖము కలుగుచున్నది.

7. నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షవలన శుద్ధిపరచబడుచున్నది గదా? దానికంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును.

యోబు 23:10 నేను నడుచుమార్గము

ఆయనకు తెలియును ఆయన నన్ను పరిశోదించిన తరువాత నేను సువర్ణమువలె కనబడుదును. శోధన మనకు కలిగినప్పుడు శ్రమ కలిగినప్పుడు చాలా మంది ఇక్కడే విశ్వాసమును భక్తిని నిర్లక్ష్యం చేసి లోకము తట్టు చూచి బలహీన పడటం జరగుతుంది. శ్రమ శోధన కలిగినప్పుడు దేవుని దగ్గర నుండి సమాధానం రానపుడు శత్రువు మనలను తరుముచున్నప్పుడు నీ విశ్వాసం ఇంకా ఎక్కువ కావాలి కానీ సన్నగిల్లకూడదు. ఎలాగంటే దావీదు జీవితాన్ని గాని మనం పరిశీలిస్తే అతను చేసిన ఉపకారములన్ని అపకారములుగా మారాయి. అతని ఘనతలన్ని అవమానాలుగా మారాయి. తన విశ్వాసంతో ఇశ్రాయేలీయులకు తెచ్చిన గొల్యాతుపై ఘనవిజయము అతని శ్రమకు కారణమై తన కన్నావారే శత్రువులై తరుముతుండటం చూస్తాము.

దావీదు ఊరిలో ఉన్నదానికన్న ఎక్కువగా గడిపింది అడవిలోనే. అతని భక్తికి దేవుని హృదయానుసారుడు అనే బిరుదు పొందిన అతనికి ఆ స్థితి ఎందుకు అనుమతించబడింది. దాని వెనుక ఒక ఉద్ధేశ్యమున్నది. దానిలో నమ్మకంగా దేవుని యెడల భయం కలిగి దేవుని ఆయన శాసనాన్ని గౌరవించడం అతనికి ప్రాణాధారమైతే అది చూసిన దేవుడు వాగ్ధానాన్ని నెరవేర్చి సింహాసనాన్ని స్థిరపరచాలనేది ఉద్దేశ్యం. అందుకే ఈ శోధన ఆలోచించి మనం సణగుకుంటున్నామా. గొనుగుకుంటున్నామా ఆలోచించాలి.

ఇప్పుడు ఆలోచిస్తే నీవు శ్రమపెట్టబడటం లేదా శోధించబడటం కలిగినప్పుడు నీవు నమ్మకంగా వుంటే నీకై ఘనవిజయం నిలుబడి వున్నది. ఎందుకనినా పరీక్షించకుండా మనుష్యలేది చేయరు. మరి శాశ్వతమై మహాఘనమైన పేరు నీకు రావాలంటే ఖచ్చితంగా మనకు నిలకడ అవసరము.

రోమా 5:1-5 కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులుముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుండడము మరియు ఆయన ద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశముగలవారమై అందులో నిలిచియు, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము. 3 అంతేకాదు, శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదుము. 1 ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.

కాబట్టి ఈ శోధనలో శ్రమలో మనం ప్రభువుని గట్టిగా పట్టుకొని ముందుకు సాగాలి. ఆదాము హవ్వలు మొదట శపింపబడ్డారు. వారు ఆ శోధనలో ఆ పరీక్షలో ఓడిపోయి సాతాను పక్షమై బాధలపాలైయినారు. ఆది. 3:1 “దేవుడైన

యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను" ఇక్కడ గమనిస్తే సైతాను అబద్ధం చెప్పాడు, నిజం, అబద్ధం, కలిపి చెప్పియున్నాడు.

ఆది. 3:3 అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలమును గూర్చి దేవుడు మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను."

ఆది 3:4 అందుకు సర్పము మీరు చావనే చావరు" ఈ వాక్యములో చావనే చావరు అని అబద్ధం చెప్పియున్నాడు. అంతేకాకుండా మీరు దేవతల వంటివారౌతారని చెప్పాడు. అప్పుడు హవ్వ ఆ పండును వీక్షించడం మొదలుపెట్టింది.

ఆది 3:6 స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు వివేకమిచ్చు రమ్యమైనదియనై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని అవి తనతోపాటు తన భర్తకు ఇచ్చెను. అతడు కూడా తినెను.

ఆ వృక్షము ఆహారమునకు మంచిది, కన్నులకు అందమైనదియు వివేకమిచ్చు రమ్యమైనది. ఎప్పుడైన అవవాది ఈ మూడు విషయాలను తీసికొని మాత్రమే శోధిస్తాడు. మనము శోధనలో ఓడిపోతే శ్రమలపాలు చేస్తాడు.

1 యోహాను 2:16-17 లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే, యేసుక్రీస్తు ప్రభువును కూడా వాడు ఈ మూడింటిద్వారానే శోధించియున్నాడు.

మత్తయి 4:1-11 అప్పుడు యేసు అపవాదిచేత శోధింపబడుటకు ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడెను. నలువది దినములు నలువదిరాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా 3. ఆ శోధకుడు ఆయన యొద్దకు వచ్చి నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్ళు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించమనెను. 4. అందుకాయన మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును అని వ్రాయబడియున్నదనెను. 5. అంతట అపవాది పరిశుద్ధ పట్టణమునకు ఆయనను తీసికొనిపోయి, దేవాలయ శిఖరమున ఆయనను నిలువబెట్టి నీవు దేవుని కుమారుడవైతే క్రిందికి దూకుము. ఆయన నిన్ను గూర్చి తన దూతలకాజ్ఞాపిచును, నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురు. 7. అని వ్రాయబడియున్నదని ఆయనతో చెప్పెను. అందుకు యేసు ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదని మరియొక చోట వ్రాయబడియున్నదని వానితో చెప్పెను. 8. మరల అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదికి ఆయనను తోడుకొనిపోయి ఈ లోకరాజ్యములన్నిటిని వాటి మహిమను ఆయనకు చూపి 9. నీవు సాగిలపడి నాకు

నమస్కారము చేసినయెడల వీటన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా 10. యేసు వానితో సాతానా పొమ్ము ప్రభువైన నీ దేవునికి మొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియున్నదనెను. 11. అంతట అపవాది ఆయనను విడిచిపోగా ఇదిగో దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్యచేసిరి. ఈ వాక్యములు గమనించినట్లైయితే ఆయన వానిని గద్దించి దాటిపోయియున్నాడు. హెబ్రీ 4:15 మన ప్రదాన యాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాదు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. ఆదాము హవ్వలు పడిపోవడానికి కారణం ఏమిటి? అంటే వారిలో ముఖ్యంగా ఒక ఆశ ఉన్నది. యాకోబు 1:12-15 శోధన సహించువాడు ధన్యుడు, అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్ధానము చేసిన జీవకిరీటము పొందును. దేవుడు కీడువిషయమై శోధింపబడనేరడు ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు నేను దేవుని చేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతి వాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా పాపము పరిపక్వమై మరణమును కనును. 1:12లో శోధన సహించువాడు ధన్యుడు అని ఉన్న మాటను మనం గమనిస్తే వాడుక భాష బైబిల్‌లో ఇలా వ్రాసి ఉన్నది. శోధనలు అనే మాటకు విష పరీక్షలు అని వ్రాసి ఉన్నది ఇలాంటి పరిస్థితిలో సహించగలిగి ఉండాలి. అప్పుడు అతడు అనుభవం గలవాడై ప్రభువు ఇచ్చే వాగ్ధానములు జీవ కిరీటం పొందుటకు అర్హుడౌతాడు. అని బైబిల్ చెబుతుంది. దేవుడు మనలను బాధపెట్టి సంతోషించేవాడు కాదు. మనం సంతోషం, నెమ్మది అనుభవించాలనే ఉద్ధేశ్యంతోనే శోధన మనకిస్తున్న శ్రమలో మనలను శుద్ధిపరుస్తున్నాడు. ప్రధాన కారణం ఒకటి చెప్పియున్నాడు. దురాశ వలన శోధింపబడుచున్నాడు అనుమాట ఈ దురాశ పోవునట్టుగా దేవుడు శోధిస్తున్నాడు. హవ్వకున్న దురాశ ఏమిటంటే మీరు దేవతల వంటివారౌతారు. అన్నప్పుడు ఆశపడి దేవున్ని అనుమానించి మోసగాడి మాటలను నమ్మి మోసపోయి దేవునికి వేరైపోయింది. కనుక శోధనలో దేవుడు మనలను శుద్ధిచేస్తాడు. నమ్మకత్వాన్ని పెంపొందిస్తాడు. విజయంవైపుకు నడిపిస్తాడు. ఉన్నత స్థితిలో పెట్టడం ఆయన యొక్క ఉద్ధేశ్యం కనుక శోధించబడుతున్నప్పుడు శ్రమలు సంభవిస్తున్నప్పుడు ఓపికగా మౌనంగా ప్రభువు చేతిలో పెట్టికొని ముందుకు వెళ్లాలని ప్రభువు ప్రణాళిక అప్పుడు ప్రభువు చిత్తం నెరవేరుతుంది. నీవు ఉన్నత స్థితిని అదిరోహిస్తావు. దేవుడు మిమ్మును శోధనలోనుండి విడిపించి దీవించి ఉన్నత స్థితిలో పెట్టును గాక! ఆమేన్.

-పాస్టర్. ప్రభాకర్

# ఎజ్రా - ఓ వాక్య పిపాసి

ఎజ్రా (క్రీ.పూ. 480-440) ఇశ్రాయేలీయుల ప్రథమ ప్రధాన యాజకుడైన అహరోను వంశస్థుడు (ఎజ్రా 7:5) లేఖికుడు, యాజకుడు, ప్రవక్త. పర్షియాలో ఉన్నత గౌరవ ఘనతలు గల అధికారి ఇశ్రాయేలీయులకు 'ఐగుప్తుచెర' (క్రీ.పూ. 1300-1200) తర్వాత అంతటి కఠినమైన మరో అనుభవం కల్దీయుల 'బబులోను చెర' (క్రీ.పూ. 587) ఈ రెండో చెర నుండి మొదటి గుంపు జెరుబ్బాబెల్ నాయకత్వములోను (క్రీ.పూ 538-. ఎజ్రా 1-6 అధ్యాయములు) రెండో గుంపు ఎజ్రా నాయకత్వములోను (క్రీ.పూ. 458-ఎజ్రా 7-10 అధ్యాయములు), మూడో గుంపు నెహెమ్యా నాయకత్వములోను (క్రీ.పూ 445) యెరూషలేముకు తిరిగి వచ్చి పర్షియా రాజులు కోరేషు అర్తహషస్త, దర్యావేషుల సాయముతో మందిర పునర్నిర్మాణం చేపట్టారు. వంద ఏళ్ళకుముందే యెషయా ప్రవచించినట్లే ఈ విడుదల జరిగింది. యెషయా 44:28.

ఈ గ్రంథం చెప్పే ప్రధాన థియోలాజికల్ సత్యము ఏమిటంటే ఇశ్రాయలీయుల అతిక్రమానికికై వారిని కొంత కాలము చెరకు పంపినా దేఇడు నమ్మకస్తుడై తాను చేసిన నిబంధన వాగ్ధానాన్ని వారి యెడల నెరవేర్చువాడైయున్నాడు. సరే, నాయకులు తీరా యోరూషలేముకొస్తే అక్కడ అస్థవ్యస్థ పరిస్థితి నెహెమ్యా 1:3-4. దేశములో ఉండిపోయిన యూదులు ఇతర జాతులలో పెండ్లి సంబంధాలు కలుపుకొని అసహ్యమైన కార్యాలు చేస్తూ తమ ప విత్రతను మంటగలుపుతుంతే ఎజ్రా 9:1-2. మరో వైపు దేశములోని శత్రువులు మందిర నిర్మాణానికి పదే పదే అడ్డుపడుతుంటే 4:23-24, అలాంటి పూర్తి ప్రతికూల పరిస్థితుల్లో ఎజ్రా నిబ్బరమైన వ్యక్తిత్వం, దృఢమైన తీర్మానం, ధిరోదాత్త నాయకత్వం 7:10వ వచనములో తేటతెల్లమౌతుంది. ఇశ్రాయేలు సమాజములో బొత్తిగా మరుగైపోయిన ధర్మశాస్త్రం ఇప్పుడు తనకు ప్రదానాంశమయ్యింది.

దేవుని వాక్యంపట్ల ఆసక్తితగ్గి చేవలేని భక్తి, సమర్పణలేని పరిచర్యలతో నాటి ఎజ్రా కాలాన్ని తలపిస్తున నేటి దినాల్లో ఎజ్రా మోడల్ ఎంతైనా అవశ్యకం. ఎజ్రా వోడల్‌లోని మూడు ముఖ్యాంశాలను ఇక్కడ క్లుప్తంగా ప్రస్తావించటం జరిగింది. భక్తి శ్రద్ధలతో ఫలించి పాటిద్దాం.

**1. ఎజ్రా వాక్య పరిశోధనకు సిద్ధపడ్డాడు:**

ఎజ్రా వాక్యప్రేమికుడు, బుద్ధిపూర్వకముగా వాక్యధ్యానాన్ని ఎంచుకున్నాడు. ధ్యానం దేవునితో తన సన్నిహిత సంబంధాన్ని సూచిస్తుంది. వాక్యమున్న చోట దేవుని హస్తముతోడుంటుంది. ఎజ్రా 7:6,28; 8:22. దేవుని హస్తముతోడు వున్న చోట దేవుని సదుపాయము 7:6, దేవుని శక్తి 7:27,28, దేవుని భద్రత 8:22,23 వుంటుంది. ఇది ఎజ్రా వ్యక్తిగత పరిచర్య అనుభవము.

లేఖన పరిధోధనలో దైవ ప్రత్యేకత సిద్ధిస్తుంది. దేవుని విమోచనాకార్యం బోధపడుతుంది. అపోకా. 4:12, యేసు స్వారూప్యాన్ని పొందుకుంటాము రోమా 8:29, దేవుని చిత్తాని గ్రహిస్తాం కీర్తన 40:8, ఆత్మీయ పరిణితి

పొందుకుంటాం హెబ్రీ 5:11-14, దైవోపదేశాన్ని నెరవేర్చడానికి సన్నద్ధులమవుతాము. 2 తిమోతి 3:16-17, సత్యబోధన గుర్తిస్తాం. అ.పోకా. 17:11 జె.ఐ. పాకర్ ఇలా నొక్కిచెబుతాడు "వాక్యం లోని దవుని ప్రసన్నం చేసుకోవడానికి ముందు మన హృదయాలను సిద్ధం చేసుకోవడం అత్యవసరం" వాక్యాన్ని మనం పరిశోధిస్తే అది మనల్ని పరిశోధిస్తుంది. పాపం, వాక్యం ఏది మనలో వున్నా అది రెండో దాన్ని దూరంగా ఉంచుతంది.

**2. ఎజ్రా వాక్య సాధనకు సంకల్పించాడు:**

వాక్య ధ్యానం చేసిన తరువాత దాన్ని సాధనకు మళ్లించడమే సవాలు. ధ్యానము అంతరంగము, సాధన బాహ్య ప్రయోగము. ఎజ్రా ఆచరణలో సఫలుడు అయినాడు కాబట్టే దేవునితో, రాజులతో, ప్రజలతో ప్రభావ వంతమైన సబంధములోనికి రాగల్గాడు. మనం వాక్య వినువారముగా మాత్రమే ఉండకుండా, వాక్యప్రకారముగా ప్రవర్తించువారముగా ఉండాలన్నది మనయెడల దేవుని చిత్తము. అలా కాకపోతే మనము మోసగాళ్ళకంటే తక్కువేంకాదు. యాకోబు 1:22. ఆయన మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద ఇల్లుకట్టుకొనిన బుద్ధిహీనుని పోలివుంటాడు. మత్తయి 7:24-27 యెహోవా ధర్మశాస్త్రమును అనుసరించి నిర్దోషముగా నడుచుకొనువారు ధన్యులు కీర్తనలు 119:1. దేవుని వాక్యమునందు ఆనందించి, అనుసరించువాడు నిశ్చయముగా ఆశీర్వదించబడతాడు. కీర్తనాకారుడు ఈ విధముగా ప్రార్థిస్తున్నాడు. నీ ధర్మశాస్త్రము అనుసరించుటకు నాకు బుద్ధిదయచేయుము. అప్పుడు నా పూర్ణహృదయముతో నేను దాని ప్రకారము నడుచుకొందును. కీర్తనలు 119:34. నీ ఉపదేశమును అనుసరించి నడుచుకొనుచున్నాను. ఇదే నాకు వరముగా దయ చేయబడియున్నది. కీర్తనలు 119:56 ప్రతి విశ్వాసి ఇలాంటి తీర్మానం కలిగి వున్నప్పుడు ఆత్మీయ ఐశ్వర్యవంతుడుకాగలడు. ఒక వ్యక్తి వాక్యాన్ని అనుసరించడము ప్రారంభిస్తే ఈ విధమైన కార్యములు చోటుచేసుకుంటాయి.

1. పాపము చేయకుండ జీవిస్తాడు. నేను నీ వాక్యమును అనుసరించునట్లు దుష్ట మార్గములన్నిటిలోనుండి నా పాదములు తొలగించుకొనుచున్నాను. కీర్తనలు 119:101
2. బుద్ధి కలిగి నడుచుకొందుము కీర్తనలు 119:34
3. ఎంతో నెమ్మదికలిగి జీవిస్తారు కీర్తనలు 119:165
4. తూలిపోరు, తొట్రిల్లిపోకుండా జీవిస్తారు. కీర్తనలు 119:165
5. శ్రమలలో, బాధలలో, నెమ్మది కలిగి ఉంటారు కీర్తనలు 119:92, 50. జ్ఞానం కోసం బైబిల్‌ను చదవాలి, క్షేమం కోసం దాన్ని నమ్మాలి, పవిత్రత కోసం దాన్ని సాధన చెయ్యాలి. మన చిరకాల వాక్యధ్యానములు, వాటి యొక్క సాధనలు సంఘముపైన, సమాజముపైన చెరగని ముద్ర వేస్తున్నాయా? తద్వారా నశిస్తున్నమన చుట్టూ వున్న వారిని ప్రభువు వైపుకు ఆకర్షిస్తున్నాయా?

**3. ఎజ్రా వాక్యప్రకటన నిశ్చయించాడు:**

ఎజ్రా యెహోవా ధర్మశాస్త్రమును పరిశోధించి దాని చొప్పున నడుచుకొనుటకు ఇశ్రాయేలీయులకు దాని కట్టడలను విధులను నేర్పుటకును దృఢనిశ్చయము చేసికొనెను. డి.ఎల్ మోడి అంటారు "లేఖనాలను దేవుడు మన తెలివిని పెంచుకొనుటకు ఇవ్వలేదు, మన

బ్రతుకులను మార్చుకోడానికి మాత్రమే ఇచ్చాడు. అందుకే నశిస్తున్న వారి బ్రతుకుల్లో పరివర్తనం కొరకు సువార్తను ప్రకటించాలి. యెహోవా మీద పాడుడి, ఆయన నామమును స్తుతించుండి, అనుదినము ఆయన రక్షణ సువార్తను ప్రకటించుండి. కీర్తనలు 96:2 మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించాలని దేవుడు ఆజ్ఞ ఇచ్చాడు. రక్షించబడిన ప్రతి విశ్వాసి ఈ పని తప్పకుండా చెయ్యాలి. ఆంద్రేయ రక్షింపబడిన తరువాత పేతురును ప్రభువు దగ్గరకు నడిపించాడు. యోహాను 1:41, ఫిలిప్పు నతనయేలును ప్రభువు యొద్దకు నడిపించాడు. యోహాను 1:46. పాపాత్మురాలైన స్త్రీ తన పాత్రను విడచిపెట్టి తాను చేసినవన్నియు తనతో చెప్పిన వానిని వచ్చి చూడుడని ఆ గ్రామస్తులందరికి ప్రకటించింది. యోహాను 4:28,29. ఐతియోపీయుడైన నపుంసకునికి ఫలిప్పు సువార్త ప్రకటించినప్పుడు అతడు నమ్మి బాప్తిస్మము పొందెను. సేనాదెయ్యములు పట్టినవ్యక్తి ప్రభువు ద్వారా విడుదల పొందిన తరువాత చుట్టూ వున్న 10 గ్రామాలు ప్రజలకు సాక్ష్యమిచ్చాడు. అపోస్తులుడైన పౌలు అంటారు. నేను సువార్తను ప్రకటించుచున్నాను. నాకు అతిశయ కారణములేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడియున్నది. అయ్యో నేను సువార్తను ప్రకటించకపోయిన యెడల నాకు శ్రమ 1 కొరింథీ 9:16. మనం దేవుని వాక్యమును నేర్చుకుంటూ ప్రకటించాలి, ప్రకటిస్తూ నేర్చుకోవాలి. ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో పౌలు భక్తుడు పాదములకు సమాధాన సువార్తవలనైన సిద్ధమనస్సు అను జోడు తోడుగుకొని నిలువబడి అన్నాడు. ఎఫెసీ 6:15. అనగా విశ్వాసి ఎల్లప్పుడు సువార్తను ప్రకటించుటకు సిద్ధంగా ఉండాలి. జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు. సామెతలు 11:30. ఎజ్రా గ్రంథము 7:10లోని 'నేర్చుటకు' అన్న మాటకు హీబ్రులో 'లామద్' అని వాయబడి ఉంది. అనగా బోధించడము, తర్ఫీదు చేయడము అని అర్థము. వాక్యాన్ని వినిపోవడము కాదు, దానిలోతుల్లోకి నడిపించడము. వాక్యాన్ని అనుభవించినప్పుడే దానిని నేర్పించగలము. జాన్ నాక్స్ అంటారు నేను ఒక్కసారి కూడా దెయ్యానికి భయపడలేదు, కానీ వాక్యబోధచేస్తే ప్రతి సారీ వణికిపోతాను" మన బోధలు, బోధనలు, బైబిల్ ధ్యానములు క్షుణ్ణముగా నేర్చుకొని నేర్పించేవిగా ఉండాలి.

**ముగింపు :** ఎజ్రా వాక్యాన్ని ధ్యానించాడు, ఆచరించాడు, పిదప ఉపదేశించాడు. ఈ మూడు ముఖ్యమే వీటివరుస క్రమము కూడా ముఖ్యమే. ధ్యానం లేని ఆచరణ, ఆచరణలేని ఉపదేశం ఎందుకూ కొరగావు. ఎజ్రా 7:10 లో ఎజ్రా వ్యక్తిత్వాన్ని ఆయన పరిచర్య స్వరూపాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తుంది. ఎజ్రా మనస్సు (ధ్యానంలో) హృదయం (ఆచరణలో) శరీరం (ప్రకటనలో) అన్నీ వాక్యమయమయ్యాయి. ఎజ్రా వ్యక్తిత్వమంతా వాక్యములో మునిగి లేస్తుంది. ఎంత ధన్యానుభవం!

"నేనే దెయ్యాన్నైతే నా ప్రథమలక్ష్యం ఏమంటే, బైబిల్లోతుల్లోకి వెళ్ళకుండా విశ్వాసుల్ని అడ్డుకోవడమే" అంటాడు. జె.ఐ. పాకర్ కాని, ఎజ్రా వాక్యమయ జీవితం అపవాది అందుకోలేనంత ఎత్తులో ఉంది. నిత్య ధ్యానం, నిత్య సాధన, నిత్య ప్రకటన నిరాటంకముగా సాగిపోతూనే ఉంది.

# బైబిల్ క్విజ్

**ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము**

ప్రశ్నలు సమకూర్చినవారు - **సహోదరి మమత, సహోదరుడు గౌతమ్**

1. ఎవరు ఏమి కలకన్నారు? దేవదూతలు ఎక్కుచూ, దిగగా, దేనికొన ఆకాశమంటెను?
2. నా వెనుక పార్శ్వమును చూచెదవని ఎవరు ఎవరితో పలికెను?
3. ఎవరు చూస్తుండగా కుడిపార్శ్వమున పరిశుద్ధాత్మతో నిండినవాడై ఉండెను?
4. మీరు అన్యజనులైయున్నప్పుడు మూగ విగ్రహములను ఆరాధించుటకు ఎటు పడిన అటు నడిపింపబడితివి? ఎవరు ఈ మాటలు పలికెను?
5. యేసు ప్రభువు దినములు అయిన తరువాత ఎవరెవరిని వెంటబెట్టుకొని ఎత్తైన కొండమీదికి వెళ్లెను?
6. ప్రభువు దూత తన పెదవులై మండుతున్న బొగ్గును ఉంచె దర్శనం ఎవరికి ఉంది?
7. ఎండిపోయిన యెముకలతో నిండిన లోయకు ప్రభువు తీసుకెళ్లిన ప్రవక్త పేరేమిటి?
8. ఎవరు దేవుని సిహాసనం చుట్టూ జీవులను చూసెను?
9. ఎవరు యేడేండ్లు గడచిన తర్వాత కలనుకనెను? అందులో బలమైన ఆవును ఏవి తినివేసెను?
10. ఐగుప్తురాజు ఏ ఇద్దరు మంత్రసానులకు హెబ్రీ స్త్రీలు మగపిల్లలను కలిగిన వెంటనే చంపమని ఆదేశమిచ్చెను?
11. నైలునది నుండి తీయబడినటువంటి శిశువు పేరేమిటి?
12. ఫరో కాకుండా మరి ఏ రాజు శిశువును చంపుటకు ఆదేశమిచ్చెను
13. అబ్రహాము మరియు అభిమేలేకు గొడవపడిన బావి పేరేమిటి
14. నోవహు అతని మనవడయినటువంటి కానాను శపించెను? కానాను తండ్రియెవరు?
15. ఏ ఇద్దరు సహోదరులు యోసేపును చంపవద్దని మిగిలిన వారిని బ్రతిమిలాడారు?
16. రూబేను, యూదాల తల్లి ఎవరు?
17. నీ హృదయములో నుండి జీవధారలు బయలుదేరును కాబట్టి నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము?
18. నా ప్రాణమా దేవునిని నమ్ముకొని మౌనముగా ఉండుము? ఆయన వలననే నాకు నిరీక్షణ కలుగుతున్నది?
19. నీకిష్టమైనది ఏదైనను నన్ను అడుగుము నేను నీకెచ్చెదను? ఎవరు ఎవరితో పలికారు?
20. ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయజాచుచున్నావే? ఎవరు పౌలుతో పలికిరి?

## గత సంచిక జవాబులు

**1. (ఆది. 3:14-15) 2. (ఆది. 23:1) 3. న్యాయాధి 4:5) 4. (రూతు 1:16) 5. (లూకా 1:38) 6. (మత్తయి 1:5) 7. (యోహాను 11:2) 8. (ఆది 25:1) 9. (అ.పో 9:40) 10. (ఎస్తేరు 9:29) 11. (అ.పో 16:15) 12. (న్యాయాధి 4:17-22) 13. (మార్కు 16:9) 14. (ఎస్తేరు 8:9) 15. (యెహోషువా 2:3) 16. (1 సమూయేలు 1:20) 17. (లూకా 1:41) 18. (1 సమూయేలు 18:27) 19. (అ.పో. 9:36) 20. బెయెర్షబా**

**జవాబులు ఈక్రింది చిరునామాకు పంపగలరు సరియైన జవాబులు వ్రాసిన వారి పేర్లు వచ్చే సంచికలో ప్రచురింపబడును.**

**చిరునామా : ప్లాట్ నెం. 469, డా. వై.ఎస్.ఆర్ ఎన్‌క్లేవ్ కాలనీ, నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ, రాజేందర్‌నగర్ మండల్, హైదరాబాదు - 500 089, తెలంగాణ రాష్ట్రము**

# ధన్యజీవి

5-12-1956  28-05-2015

## కీ॥శే॥ సహోదరి వేజెండ్ల విజయకుమారి గారు

సహోదరి వేజెండ్ల విజయకుమారి గారు రెవ. డా॥ వెజెండ్ల నాగేశ్వరరావు గారి సతీమణి, నారాయణగూడ బాప్టిస్టు సంఘ సభ్యురాలు. ఆత్మీయముగా ఎదుగుటకు రక్షణ పొందుటకు ప్రభువైన యేసును గురించి ఎరుగుటకు బాల్యమునందే ఎంతో శ్రద్ధ కలిగియుండినది. చావలి గ్రామములో జన్మించి వివాహము తరువాత భర్తతో హైదరాబాదు పట్టణమునకు వచ్చినప్పటినుండి ఆఖరి వరకు దినదినము ఆత్మీయముగా ఎదుగుతూ నిరీక్షణలోనికి ప్రవేశించినారు. విశ్వాస విషయములో గాని, ఓర్పు విషయములో గాని ఏనాడు వెనకపడలేదు. తన కొదువలను గ్రహించుకుని సరిచేసికొని ముందుకు నడిచే స్వభావము, భర్త విధేయురాలిగా ఉంటూ కుటుంబాన్ని రక్షణ లోనికి నడిపించిన ఆత్మీయ బలము కలిగిన ఇల్లాలు. బాల్యమునుండే తన పిల్లలను ప్రభువులో నిలిచిఉండేవారుగా తర్ఫీదు ఇచ్చి వాక్యమును బోధించి ప్రార్ధన నేర్పించి సరియైన మార్గములో నిలిపిన తల్లిగా ఆమె ధన్యజీవి. ఆర్ధిక ఇబ్బందులు గాని, అనారోగ్యముగాని, చుట్టూ ఉన్నవారి రక్షణ విషయమై గాని, తన విశ్వాసబలముతో ఓర్పుతో సహనముతో జయించటమే ఆమెకు తెలుసు. క్యాన్సర్ వ్యాధి బారినపడిన కూడా ప్రభువును స్తుతిస్తూ ఆమెకు ప్రియమైన గీతము "నీవుంటే చాలు యేసయ్యా అనే పాటను వింటూ పాడుకుంటూ తన ప్రాణమును విడిచినది. అనేకులను దేవుని వైపు త్రిప్పి నీతిమార్గములో నడుచుకొనునట్లు చేయుదురో వారు నక్షత్రమువలె నిరంతరముప్రకాశించెదరు. అని వ్రాయబడిన ప్రకారము సహోదరి విజయకుమారి గారు అనేకమంది అన్యులకు యేసు ప్రభువును పరిచయం చేసి వారిని రక్షణలోని నడిపించడమును బట్టి తప్పకుండా దేవుని సన్నిధిలో నిరంతరము ప్రవేశించి నక్షత్రముగా ఉండునని నమ్ముచున్నాము.

పాస్టర్ రెవ. డా॥ వి. నాగేశ్వరరావు
మరియు కుటుంబ సభ్యులు

బైబిల్ వృక్షాలు

# ద్రాక్షా తీగ

చాలా చోట్ల పరిశుద్ధగ్రంథములో ఈ ద్రాక్ష తీగ చెట్ల గురించి వ్రాయబడినది. ఆదికాండము నుండి ప్రకటన వరకు కూడా మనము ఈ ద్రాక్షా తీగ ద్రాక్ష రసము, ద్రక్షాల గురించి చదువుతాము. ఫరో వద్ద పని చేసే పానదాయకులవాడుతో మొదలై ప్రకటనలో ఆఖరిగా వ్రాయబడినది అన్నిటికన్నా కూడా ముఖ్యముగా యేసు ప్రభువులవారు చేసిన మొదటి సూచక క్రియగా నీరు ద్రాక్షారసముగా మార్చబడడము ఇది కానా అను ఊరిలో ప్రభువు చేసిన మొదటి సూచక క్రియ యేసు ప్రభువులవారు ఆయన భుజించిన ఆఖరి పస్కాను గురించి మాట్లాడినప్పుడు ద్రాక్షారసమును తన రక్తముగా పరిశుద్ధరక్తముగా పోల్చడము మనకు తెలుసు. ద్రాక్షా తోట, ద్రాక్షా తీగను ప్రభువుతోను, తండ్రితోను పోల్చడము కూడా మనము యోహాను సువార్తలో చూడగలము.

ఏనోను ప్రార్థనా మందిరము

ప్లాట్ నెం. 469, సెక్రటేరియట్ హిల్స్, (డా. వై.ఎస్.ఆర్. ఎన్‌క్లేవ్ కాలనీ), నేక్‌నామ్‌పూర్, పుప్పాలగూడ,
రాజేందర్‌నగర్ మండలం, హైదరాబాద్-500 089. తెలంగాణ రాష్ట్రము.